RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :284 సోమవారం, ఫిబ్రవరి 09, 2026, పేజీలు -20 వెల :5/-

### బీఆర్ఎస్ అంటే బ్లాక్ మెయిల్ రాజకీయ సమితి:
## సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి**
ఫోన్ ట్యాపింగ్ ద్వారా కోట్లాది రూపాయల ఎలక్టోరల్ బాండ్స్ వసూలు చేశారు. ఈరోజు బీఆర్ఎస్ అకౌంట్ లో ఉన్న రూ.1500 కోట్లు ఎవడబ్బ సొమ్ము

## మార్చి 31 కల్లా నక్సలిజానికి చెల్లుచీటీ అమిత్‌షా



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వామపక్ష తీవ్రవాదంపై పోరాటంలో కేంద్రం చేపట్టిన వ్యూహం సత్ఫలితాలను ఇస్తోందని, ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుదముట్టిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా (గూఎఫ్ రాష్ట్రుప్త) తెలిపారు. మరి కొద్ది వారాల్లో కేంద్రం ప్రకటించిన గడువు ముగుస్తుండటంతో రాయ్‌పూర్‌లో అమిత్‌షా ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించారు. అనంతరం ఆ వివరాలను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన తెలియజేశారు. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ల పై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, అధికారులతో రాయ్‌పూర్‌లో అదివారం నాడు సమీక్షా సమావేశం జరిపినట్టు అమిత్‌షా తెలిపారు. సెక్యూరిటీ టీమ్‌లను ఏకం చేయడం, మౌలిక వసతుల విస్తరణ, మావోయిస్టుల ఆర్థిక నెట్‌వర్క్‌ను దెబ్బతీయడం, లొంగుబాటు పాలసీలు వంటివి నక్సలిజం పై పోరాటంలో సత్ఫలితాలను ఇచ్చినట్టు చెప్పారు. మార్చి 31వ - మిగతా2లో

## భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలి: సీఎం రేవంత్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జీవిత కాలం పని చేసినా ఒక్కొక్కసారి పార్టీ టికెట్ రాదని.. అలా వస్తే అదే పెద్ద గుర్తింపు అని భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ బీ ఫారం వస్తే గెలుస్తామన్న వాతావరణం భూపాలపల్లిలో ఉందని వారికి తెలిపారు. ఆదివారం నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం చెల్పూర్‌లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద భూపాలపల్లి బరిలో దిగిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమ య్యారు. ఈ సందర్భంగా వారితో సీఎం మాట్లాడుతూ.. టికెట్ రాని వాళ్లకు ఆవేదన ఉంటుందన్నారు. వారితో సమన్వయం చేసుకొని పోవాలంటూ అభ్యర్థులకు సూచించారు. టికెట్ కోసం పోటీపడిన వాళ్లను నిర్లక్ష్యం చేయొద్దంటూ హితవు పలికారు. టికెట్ రాని వాళ్లను - మిగతా2లో



## అమెరికాతో ట్రేడ్ డీల్ పై రైతు సంఘాల ఆగ్రహం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం పై పలు రైతు సంఘాలు భగ్గుమన్నాయి. ఇది అమెరికా కార్పొరేట్ కంపెనీలకు భారత వ్యవసాయ రంగాన్ని సరెండర్ చేయడమేనని మండిపడ్డాయి. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎమ్), ఆల్ ఇండియా - మిగతా2లో

## వరంగల్ చరిత్రలో తొలిసారి నింగిలోకి 'రుద్రమ' రాకెట్

**వరంగల్ చరిత్రలో తొలిసారిగా మోడల్ రాకెట్ ప్రయోగం**

**జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 28న కార్యక్రమం**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వరంగల్ చరిత్రలో తొలిసారిగా ఒక మోడల్ రాకెట్‌ను ప్రయోగించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 28న ఈ కార్యక్రమాన్ని - మిగతా2లో

## 114 రఫేల్ జెట్స్ కొనుగోలుకు ప్రతిపాదనలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఫ్రాన్స్ నుంచి భారత్ 114 రఫేల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. రక్షణ శాఖ మంత్రి సారథ్యంలోని డిఫెన్స్ అక్విసిషన్ కౌన్సిల్ త్వరలో ఈ ప్రతిపాదన పై ఆమోద ముద్ర వేసే అవకాశం ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు - మిగతా2లో

## రాహు కేతువుల నుంచి రాష్ట్రాన్ని కాపాడండి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ముఖ్యమంతి రేవంత్ రెడ్డి రాహువు అయితే.. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కేతువు అని టీబీజేపీ అధ్యక్షుడు ఎన్.రాం చందర్ రావు అభివర్ణించారు - మిగతా2లో



## ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదం ఆ వార్తలు నమ్మొద్దన్న శిఖా గోయల్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)లో శనివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో, గతంలో సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు', 'ఫోన్ ట్యాపింగ్' కేసులకు సంబంధించిన కీలక ఆధారాలు - మిగతా2లో

## ఉప్పల్‌లో కబ్జాదారులకు హైడ్రా షాక్

**రూ.85 కోట్ల పార్కు స్థలాలు స్వాధీనం**

**కబ్జాకు గురైన స్థలాల చుట్టూ ఫెన్సింగ్, బోర్డులు ఏర్పాటు**

**అక్రమ లేఅవుట్‌ను గుర్తించి చర్యలు తీసుకున్న యంత్రాంగం**

HYDRAA
Hyderabad Disaster Response and Assets Protection Agency

వివరాలు 2లో



## రేవంత్ రెడ్డి పాలనలో.. బస్సు తప్ప అన్నీ తుస్సే

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సీఎం రేవంత్‌రెడ్డి పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీల పేరుతో జనాన్ని మోసం చేసిన కాంగ్రెస్ నేతలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి - మిగతా2లో

## ఓఆర్ఆర్‌పై ఏప్రిల్ 1 నుంచి నగదు చెల్లింపులు బంద్.. పెరగనున్న టోల్ చార్జీలు

**ఏప్రిల్ 1 నుంచి ఓఆర్ఆర్‌పై పూర్తిగా క్యాష్‌లెస్ లావాదేవీలు**

**టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపుల విధానం రద్దు**

**ఫాస్టాగ్ లేనివారు యూపీఐ క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించవచ్చు**

**రెండేళ్ల తర్వాత టోల్ చార్జీలను పెంచేందుకు సన్నాహాలు**

వివరాలు 12లో




## చరిత్రలో బూతులు మాట్లాడే ఏకైక మంత్రిగా రేవంత్ రెడ్డి

**సీఎం రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి అంత చెత్త, నీచమైన ముఖ్యమంత్రి చరిత్రలోనే ఎవరూ లేరని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాండూరు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, రేవంత్ రెడ్డి పాలనపై ఘాటుగా విమర్శలు - మిగతా2లో



## జనగామ మున్సిపాలిటీలో తాగునీటికి ఇంకా దిక్కులేదు ఎంపి ఈటల రాజేందర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జనగామ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్. బిజెపి అభ్యర్థులు స్వరూప బిక్షపతి, శశిధర్, గంధం రాములు, వినోద్ లను కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. స్వరూప భర్త బిక్షపతి - మిగతా12లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## మార్చి 31 కల్లా నక్సలిజానికి చెల్లుచీటీ : అమిత్‌షా

-మొదటిపేజీ తరువాయి

మార్చి 31వ తేదీలోగా దేశంలో నక్సలిజాన్ని సంపూర్ణంగా నిర్మూలిస్తామని వివరించారు. రాయ్‌పూర్ అటల్ నగర్‌లోని ఒక హోటల్‌లో జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ, కేంద్ర హోం కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, హోం వ్యవహారాల శాఖ స్పెషల్ సెక్రటరీ (అంతర్గత భద్రత) తదితరులు పాల్గొన్నారు. సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, ఐటీబీపీ, ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్స్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లో 2024 నుంచి సెక్యూరిటీ బలగాలు పైచేయి సాధించాయి. 500 మందికి పైగా నక్సలైట్లు ఎన్‌కౌంటర్లలో హతమయ్యారు. వీరిలో సీపీఐ (మావోయిస్టు) సీనియర్ నేత, ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ రావు (బసవరాజు) సహా పలువురు కీలక నేతలున్నారు. ఇదే సమయంలో సుమారు 1,900 మంది నక్సల్స్‌ను అరెస్టు చేయగా, 2,500 మంది లొంగిపోయారు.

## వరంగల్ చరిత్రలో తొలిసారి.. నింగిలోకి 'రుద్రమ' రాకెట్!

-మొదటిపేజీ తరువాయి

ఇస్రో స్పేస్ ట్యూటర్, ఏటీడీఆర్‌ఎల్ (అనిసియంట్ టెక్నాలజీస్ డిజైన్ అండ్ రీసెర్చ్ ల్యాబ్) వ్యవస్థాపకుడు శశాంక్ భూపతి నేతృత్వంలో ఈ ప్రయోగానికి ఏర్పాట్లు చేస్తున్నారు. వరంగల్ నిట్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తున్నాయి. 'రుద్రమ' అని నామకరణం చేసిన ఈ మోడల్ రాకెట్‌ను ప్రయోగించడానికి ముందు, హనుమకొండలోని హయగ్రీవాచారి గ్రౌండ్‌లో సైన్స్, అంతరిక్షంపై అవగాహన సదస్సు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 28న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ సదస్సు కొనసాగుతుంది. అనంతరం రాకెట్‌ను నింగిలోకి పంపిస్తారు. దీంతో పాటు, అంతరిక్ష వీక్షణపై ఆసక్తిని పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. ఈ నెల 15 నుంచి 27 వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు భద్రకాళి ట్యాంక్‌బండ్‌పై టెలిస్కోపులతో నక్షత్ర వీక్షణ (స్టార్ గేజింగ్) కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు స్కూల్, కాలేజీ విద్యార్థులకు, ఆసక్తిగల వారికి ప్రవేశం ఉచితమని శశాంక్ తెలిపారు.

## ఉప్పల్‌లో కబ్జాదారులకు హైడ్రా షాక్

-మొదటిపేజీ తరువాయి

1980లో వేసిన బాబానగర్ కాలనీ లేఅవుట్‌లో 3వేల గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. అయితే కాలక్రమేణా ఈ స్థలాన్ని కొందరు అక్రమంగా 500 గజాల చొప్పున ప్లాట్లుగా విభజించి విక్రయించారు. దీనిపై స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, అసలు లేఅవుట్ పత్రాలను ధ్రువీకరించుకున్నారు. ఇప్పటికే కొంత భాగంలో నిర్మాణాలు జరగడంతో, మిగిలిన 2వేల గజాల స్థలాన్ని స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ వేశారు. ఇది పార్కు స్థలమని పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేశారు. ఇదే తరహాలో, ఉప్పల్ మండలం నాచారంలోని కార్తికేయ నగర్‌లో కూడా పార్కు కోసం కేటాయించిన 5వేల గజాల స్థలాన్ని అధికారులు కాపాడారు. ఈ రెండు ప్రాంతాల్లో స్వాధీనం చేసుకున్న భూముల మొత్తం విలువ రూ.85 కోట్లుగా అంచనా వేశారు. ప్రభుత్వ భూములను కాపాడిన హైడ్రా అధికారులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## రేవంత్‌రెడ్డి పాలనలో.. బస్సు తప్ప అన్నీ తుస్సే

-మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ కిట్ బంద్, బతుకమ్మ చీరలు బంద్, గొర్రెల పంపిణీ బంద్, చేప పిల్లలు బంద్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్.. అన్నీ బంద్ పెట్టి పాలనను గాలికొదిలేశారని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ రూ. 2000 పెన్షన్ ఇస్తే.. రేవంత్‌రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. అక్కాచెల్లెళ్లకు నెలకు రూ. 2500 ఇస్తా అన్నారని.. ఇప్పుడు ఇచ్చారా..?, తులం బంగారం ఇస్తానన్నారు.. ఇచ్చారా? అని ప్రశ్నించారు. 2 లక్షల ఉద్యోగాలని నిరుద్యోగులను నట్టేట ముంచారని మండిపడ్డారు. కాంగ్రెస్ చెప్పేవి ఉత్త మాటలు.. చేసేవి మోసాలేనని సెటైర్లు గుప్పించారు.

**కేసీఆర్ చేతిలోనే తెలంగాణ పదిలం..**

పుట్టిన బిడ్డ తల్లి చేతిలో ఉంటే ఎంత పదిలంగా ఉంటుందో.. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ చేతిలో ఉంటే అంతే పదిలంగా ఉంటుందని హరీశ్‌రావు అన్నారు. మన తెలంగాణ కేసీఆర్ చేతుల్లోనే సురక్షితమని చెప్పుకొచ్చారు. ఇంకో రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని జనాలే చెబుతున్నారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచే కౌన్సిలర్లు ఐదేళ్లు ఉంటారని.. రెండేళ్ల తర్వాత వాళ్లు ఉండేది బీఆర్ఎస్ ప్రభుత్వంలోనేనని అన్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మిగిలిన అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారం బాధ్యత తాను తీసుకుంటానని మాటిచ్చారు. మనల్ని మోసం చేసిన రేవంత్‌రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పి.. కేసీఆర్‌కి విజయాన్ని కానుకగా ఇవ్వాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## చరిత్రలో బూతులు మాట్లాడే ఏకైక మంత్రిగా రేవంత్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

"ఏ ముఖ్యమంత్రి అయినా పర్యటనకు వెళ్తే అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడతారు. కానీ, బూతులు మాట్లాడే ఏకైక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు" అని కేటీఆర్ అన్నారు. గత రెండేళ్లుగా కేసీఆర్‌ను తిట్టడం తప్ప రేవంత్ చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. ప్రతిరోజూ వందల కోట్లు ఎలా సంపాదించాలన్న ఆలోచనే రేవంత్ రెడ్డికి ఉందని ఆరోపించారు. తాండూరు నర్సింగ్ కాలేజీని ఎత్తుకుపోయిన దొంగ రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, లేదంటే రాబోయే మూడేళ్ల వరకు ఆ పార్టీ నేతలు ప్రజలకు అందుబాటులో ఉండరని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలి: సీఎం రేవంత్

-మొదటిపేజీ తరువాయి

జీవిత కాలం పని చేసినా ఒక్కొక్కసారి పార్టీ టికెట్ రాదని.. అలా వస్తే అదే పెద్ద గుర్తింపు అని భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ బీ ఫారం వస్తే గెలుస్తామన్న వాతావరణం భూపాలపల్లిలో ఉందని వారికి తెలిపారు. ఆదివారం నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం చెల్పూర్‌లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద భూపాలపల్లి బరిలో దిగిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో సీఎం మాట్లాడుతూ.. టికెట్ రాని వాళ్లకు ఆవేదన ఉంటుందన్నారు. వారితో సమన్వయం చేసుకొని పోవాలంటూ అభ్యర్థులకు సూచించారు. టికెట్ కోసం పోటీపడిన వాళ్లను నిర్లక్ష్యం చేయెద్దంటూ హితవు పలికారు. టికెట్ రాని వాళ్లను పార్టీ వదిలేయదని.. వాళ్లకు కాంగ్రెస్ న్యాయం చేస్తుందని వివరించారు. ఓటర్లను ఒకటికి నాలుగు సార్లు కలవాలని అభ్యర్థులకు స్పష్టం చేశారు. సమస్యలను పరిష్కరిస్తారనే నమ్మకం కలిగించిన వాళ్లకే ప్రజలు ఓట్లు వేస్తారని తెలిపారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఓటు అడగాల్సి ఉందన్నారు. కార్యకర్తల కోసం నాయకులు కష్టపడాల్సి ఉందని చెప్పారు. పార్టీని గెలిపించుకొని పనులు చేయించుకోవాలని అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలంటూ అభ్యర్థులను ఆదేశించారు. పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేసే బాధ్యత తనదని అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సభలో పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులతోపాటు స్థానిక ఎంపీ పాల్గొన్నారు. భూపాలపల్లి జిల్లా పోతుందంటూ మున్సిపల్ ఎన్నికల వేళ.. బీఆర్ఎస్ అభ్యర్థులు అబద్ధాలు చెబుతున్నారంటూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మండిపడ్డారు. అబద్ధాలు పుట్టిందే బీఆర్ఎస్ పార్టీతో అని ఆయన ఎద్దేవా చేశారు. పాత రేషన్ కార్డులో పేర్లు ఎక్కించలేని పరిస్థితి గత ప్రభుత్వంలో ఉందని గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల్లో సుమారు 200మంది డిస్మిసయ్యారని వారికి తిరిగి ఉద్యోగాలు వచ్చేలా చేయాలని స్పష్టం చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని వరంగల్ ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు. అలాగే భూపాలపల్లికి రైల్వే లైన్ కావాల్సి ఉందన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వంలో ఉన్న వారికి ఓటు వేస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏప్రిల్‌లో కేబినెట్‌లో నిర్ణయం తీసుకొని 2వ విడత ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభిస్తామన్నారు. అర్హులైన పేదవారికి 100 శాతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతంలో చాలా చోట్ల భూములకు సరైన పత్రాలు లేవని తెలిపారు. కొత్త భూభారతి చట్టం ప్రకారం ఎటువంటి భూ సమస్య లేకుండా చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. మీకు సంక్షేమ పథకాలు అందజేయడం వల్లే సర్పంచ్ ఎన్నికల్లో 68 శాతానికి పైగా గెలిచారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు.

# అమెరికాతో ట్రేడ్ డీల్ పై రైతు సంఘాల ఆగ్రహం

-మొదటిపేజీ తరువాయి

అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందంతో భారతీయ వ్యవసాయ రంగాన్ని అమెరికా కార్పొరేట్ కంపెనీలకు సరెండర్ చేసినట్టేనని ఎస్‌కేఎమ్ ఒక ప్రకటనలో తెలిపింది. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. వాణిజ్య ఒప్పందం పై ఆయన ప్రకటన అవాస్తవాలతో కూడుకున్నదని తెలిపింది. ట్రేడ్ డీల్‌పై సంతకాలు చేయొద్దని ప్రధాని మోదీని కోరింది. లేని పక్షంలో దేశవ్యాప్తంగా భారీ నిరసనలను ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా గ్రామాల్లో నిరసనలు నిర్వహిస్తామని ఎస్‌కేఎమ్ లీడర్లు పత్రికా సమావేశంలో తెలిపారు. ఫిబ్రవరి 12న నిర్వహించనున్న స్ట్రైక్‌కు తాము పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలిపారు. పశుగ్రాసంగా వాడే అమెరికా ఎర్రజొన్నలు, సోయాబీన్ నూనె వంటి వాటిని భారత మార్కెట్‌లోకి అనుమతిస్తే దీర్ఘకాలిక ప్రభావాలు ఉంటాయని ఏఐకేఎస్ నేత కృష్ణ ప్రసాద్ అన్నారు. డెయిరీ రంగంపై కూడా ప్రభావం పడుతుందని చెప్పారు. మందకొడిగా మారిన అమెరికా, ఐరోపా సమాఖ్య ఆర్థిక వ్యవస్థలకే ఈ ట్రేడ్ డీల్స్‌తో ప్రయోజనమని వ్యాఖ్యానించారు. భారత్‌కు పెద్దగా ఉపయోగం లేదని అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీల దిష్టి బొమ్మలను దహనం చేసి తమ నిరసన తెలుపుతామని క్రాంతికారీ కిసాన్ యూనియన్ నేత దర్శన్ పాల్ తెలిపారు. అల్పాదాయాలు, అప్పులతో ఇబ్బంది పడుతున్న రైతాంగం పరిస్థితి ఈ ట్రేడ్ డీల్‌తో మరింత దిగజారుతుందని అన్నారు. ఈ ట్రేడ్ డీల్స్‌తో తమపై ఎలాంటి ప్రభావం పడుతుందని గ్రామస్తులు తమను ప్రశ్నిస్తున్నారని భారతీయ కిసాన్ యూనియన్ లీడర్ రాకేశ్ తికాయత్ అన్నారు. ఈ నిరసనల్లో పాలుపంచుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు.

# 114 రఫేల్ జెట్స్ కొనుగోలుకు ప్రతిపాదనలు త్వరలో భారత్ గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

ఈ నెలలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమాన్యుయెల్ మాక్రాన్ భారత్‌లో పర్యటించనున్నారు. ఈ టూర్‌కు మునుపే రఫేల్ కొనుగోలు ప్రతిపాదనకు డీఏసీ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. మరికొన్ని రోజుల్లో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సారథ్యంలో జరగనున్న డీఏసీ సమావేశంలో గ్రీన్ సిగ్నల్ పడొచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. గత నెలలోనే రక్షణ శాఖ సెక్రటరీ సారథ్యంలోని డిఫెన్స్ ప్రొక్యూర్మెంట్ బోర్డు ఈ డీల్‌ను క్లియర్ చేసిందట. ఈ డీల్ విలువ సుమారు రూ.3.25 లక్షల కోట్లు ఉండొచ్చని సమాచారం. యుద్ధ విమానాల కొరత నెలకొన్న నేపథ్యంలో ఈ డీల్ భారత వాయుసేనకు కీలకం కానుంది. ఇందులో భాగంగా 18 విమానాలను తక్షణ వినియోగానికి అనువైన స్థితిలో భారత్ దిగుమతి చేసుకుంటుంది. మిగిలిన 80 శాతం విమానాలను భారత్‌లోనే తయారు చేయనున్నారు. మేక్ ఇన్ ఇండియా కార్యాచరణలో భాగంగా ఈ విమానాల్లో సుమారు 60 శాతం స్వదేశీ విడి భాగాలను వినియోగించనున్నారు. మొత్తం విమానాల్లో 88 సింగిల్ సీట్, 26 ట్విన్ సీట్ వేరియంట్లు ఉండనున్నాయి. ఈ దిశగా రఫేల్ జెట్ తయారీదారు దసో ఏవియేషన్ భారతీయ ప్రైవేటు సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోనుంది. 'డీఏసీ ఆమోదం లభించాక, ఒప్పందానికి సంబంధించి సాంకేతికత, వాణిజ్య పరమైన చర్చలు మొదలవుతాయి' అని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాబోయే నెలల్లో డీల్ తుది రూపు సంతరించుకుంటుందని తెలిపాయి. నిపుణులు చెప్పే దాని ప్రకారం, భారత వాయుసేనకు మొత్తం 42 యుద్ధ విమానాల స్క్వాడ్రన్స్ అవసరం. కానీ, ప్రస్తుతం 29 ఫైటర్ స్క్వాడ్రన్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అటు పశ్చిమ సరిహద్దు, ఇటు ఉత్తర సరిహద్దు నుంచి సవాళ్లు పెరుగుతున్న నేపథ్యంలో త్వరితగతిన ఫైటర్ జెట్స్‌ను సమకూర్చాలని వాయుసేన కేంద్రాన్ని కోరుతోంది.

# రాహు కేతువుల నుంచి రాష్ట్రాన్ని కాపాడండి: టీ బీజేపీ చీఫ్

-మొదటిపేజీ తరువాయి

ఆదివారం నాడు కొత్తగూడెంలో బీజేపీ విజయ సంకల్ప సభ పేరిట నిర్వహించిన భారీ సభలో ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందని బీఆర్ఎస్ పార్టీ అని విమర్శించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఒక్కటి మినహా హామీల అమలులో విఫలమైందంటూ మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే కేంద్ర పథకంతో ఇంటింటికీ తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ వస్తుందన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో పన్నుల వసూళ్లు మినహా పనులు లేవని రాంచందర్ రావు వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనటం వెనుక ఉన్న ఆంతర్యాన్ని గమనించాలంటూ ప్రజలకు సూచించారు. కేంద్రంలోని ఎన్డీయే కూటమి తీసుకువచ్చిన అమృత్ పథకంతో కొత్తగూడెం కార్పొరేషన్ ఆధునీకరణ పనులు చేపడతామన్నారు. కాంగ్రెస్ పార్టీలోని వర్గ పోరుతో కుంభకోణాలు బట్టబయలు అవుతున్నాయని పేర్కొన్నారు. సింగరేణిలో నైనీ టెండర్ల రద్దు వెనుక కుంభకోణం ఉందని ఆరోపించారు. సింగరేణిలో అప్పుల కారణంగా జీతాలు ఇచ్చే స్థాయిని దిగజార్చారంటూ పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ సూచనల మేరకు సింగరేణిపై ఇటీవల కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సమీక్షించారని గుర్తు చేశారు. సింగరేణిలోని సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా కార్మికులకు తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు హామీ ఇచ్చారు. రాష్ట్ర కేబినెట్‌లోని బీసీల లెక్క తేల్చాలంటూ రేవంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసన సభలో సభ్యత్వం లేకుండా ఒక ముస్లింకి మంత్రి పదవి కేటాయించారంటూ అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మండిపడ్డారు. ఈ రెండు పార్టీలవి ఒకే విధానాలని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కుంభకోణాల ఫైల్స్ కాలిపోయాయని.. దీంతో వాస్తవాలు బట్టబయలు కాకుండా కుట్ర జరిగిందంటూ టీ బీజేపీ చీఫ్ నిప్పులు చెరిగారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన ఎఫ్ఎస్ఎల్ ఫైల్స్ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో తగులబడటం వెనుక ఆంతర్యాన్ని గమనించాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా టీ బీజేపీ చీఫ్ హితవు పలికారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి కేసును 10 ఏళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని పేర్కొన్నారు. అవినీతి విచారణల్లో అధికారులను అరెస్ట్ చేశారని.. మరి నాయకులపై చర్యలు ఏవంటూ ఆయా పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిద్దాం, తెలంగాణను కాపాడు కుందామంటూ ప్రజలకు టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు స్పష్టం చేశారు.

# ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదం: ఆ వార్తలు నమ్మొద్దన్న శిఖా గోయల్

-మొదటిపేజీ తరువాయి

శనివారం ఉదయం 10:08 గంటల సమయంలో ల్యాబ్ కార్యాలయంలోని సీజ్డ్ ప్రాపర్టీస్ విభాగంలో మంటలు చెలరేగాయి. అక్కడి సిబ్బంది గమనించి వెంటనే అప్రమత్తమైనప్పటికీ, మంటలు వేగంగా ల్యాబ్‌తో పాటు శిక్షణా కేంద్రానికి వ్యాపించాయి. ఈ ప్రమాదంలో కొన్ని అనాలసిస్ డాక్యుమెంట్ ఫైళ్లు మాత్రమే దగ్ధమయ్యాయని, వాటిని కూడా రికవరీ చేసే ప్రక్రియ కొనసాగుతోందని శిఖా గోయల్ వివరించారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. ముఖ్యంగా, తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు రేపిన 2015 నాటి 'ఓటుకు నోటు' కేసుకు సంబంధించిన ఆధారాలు ధ్వంసమయ్యాయని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆమె తేల్చిచెప్పారు. ఆ కేసుకు సంబంధించిన 16 మెటీరియల్ ఆబ్జెక్టులను 2015లోనే స్వీకరించి, పరీక్షించిన తర్వాత 2021 మార్చిలోనే ఏసీబీ కోర్టుకు తిరిగి సమర్పించామని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు ఈ కేసుకు సంబంధించిన ఒక్క ఆధారం కూడా ఎఫ్ఎస్ఎల్‌లో లేదని ఆమె తెలిపారు. అదేవిధంగా, ఇటీవలి ఫోన్ ట్యాపింగ్ కేసుకు (పంజాగుట్ట పీఎస్ క్రైమ్ నెం. 243/2024) సంబంధించి మార్చి 2024 నుంచి జనవరి 2026 మధ్య అందిన 132 మెటీరియల్ ఆబ్జెక్టులను పూర్తిగా పరిశీలించామని, వాటన్నింటినీ సురక్షితంగా వెలికితీశామని గోయల్ చెప్పారు. వాటి నివేదికలు ఇప్పటికే కొన్ని కోర్టుకు సమర్పించగా, మరికొన్ని సిద్ధమవుతున్నాయని అన్నారు. ఒకవేళ ఏవైనా డాక్యుమెంట్లు కాలిపోయినా, వాటి డేటాను తిరిగి పొందే సాంకేతిక సామర్థ్యం తమ బృందానికి ఉందని, ఆధారాల భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు. ల్యాబ్‌లో కాలిపోయినవి ఇప్పటికే కోర్టులకు సమర్పించిన డాక్యుమెంట్ల కాపీలేనని, ఒరిజినల్స్ కోర్టు వద్ద భద్రంగా ఉంటాయని ఆమె పునరుద్ఘాటించారు. ఈ అగ్నిప్రమాదంపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# 25వ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కనుకుంట్ల శ్రీనివాసరావు విస్తృత ప్రచారం

**- వందలాది మంది పాల్గొనడంతో జోరందుకున్న ఎన్నికల వాతావరణం**

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 09( తెలంగాణ పత్రిక)

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కనుకుంట్ల శ్రీనివాసరావు వందలాది మంది కార్యకర్తలు, అభిమానులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని ప్రధాన వీధులు, కాలనీల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలుసుకున్న ఆయన, స్థానిక సమస్యలను తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, ప్రజలకు అందుబాటులో ఉన్న పాలన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమానికి మహిళలు, యువకులు, సీనియర్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. "ప్రజల సమస్యలే మా ప్రథమ ప్రాధాన్యం" అని కనుకుంట్ల శ్రీనివాసరావు పేర్కొంటూ, 25వ డివిజన్‌ను అన్ని రంగాల్లో



అభివృద్ధి పథంలో నడిపేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. వందలాది మంది ప్రజలతో సాగిన ఈ విస్తృత ప్రచారంతో 25వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం మరింత బలపడినట్లు రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

# 11వ వార్డులో సరిపెల్లి అర్చన ప్రభంజనం

**- వేములవాడలో కాంగ్రెస్ పార్టీకే ప్రజల మద్దతు**

వేములవాడ, ఫిబ్రవరి,08, తెలంగాణ పత్రిక.

వేములవాడ మున్సిపల్ ఎన్నికల వేళ పట్టణంలోని 11 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి, సరిపెల్లి అర్చన, ప్రచారం జోరుగా సాగుతోంది. వేములవాడలో మున్సిపల్ ఎన్నికల వేళ పట్టణంలో రాజకీయం వేడెక్కింది.11 వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సరిపెల్లి అర్చన, కు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు.సేవకురాలుగా వస్తున్న తనను 11 వార్డు కౌన్సిలర్ గా భారీ మెజారిటీతో, గెలిపించాలని వేడుకుంటున్నారూ.పేదల పట్ల ఎనలేని మమకారం కలిగిన సరిపెల్లి అర్చన ప్రతినిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే నాయకురాలుగా గుర్తింపు పొందారు.ప్రజలకు సేవ చేయాలనే గొప్ప లక్ష్యంతో మీ ముందుకు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమం పథకాలు,అభివృద్ధినీ ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతూ ప్రచారం సాగిస్తున్నరూ.ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ ముందుండే నాయకురాలుగా,సమస్య ఏదైనా తక్షణమే స్పందించే వ్యక్తిగా పేరుంది.ముఖ్యంగా యువత,మహిళలు, వృద్ధులు అన్ని వర్గాల నుంచి స్వచ్ఛందంగా వస్తున్న మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉత్సాహాన్ని



నింపుతుందన్నారు.ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బలపరిచిన 11 వ వార్డు ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని వేడుకుంటున్నాను.అభివృద్ధే నా లక్ష్యండ ప్రజలే నా బలం"అంటూ ఇచ్చిన పిలుపు వార్డంతా మార్మోగుతోంది. 11 వ వార్డులో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న ఈ తరుణంలో అభ్యర్థిగా సరిపల్లి అర్చన విజయం ఖాయమనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

# ప్రైవేటు వైద్య సంస్థల పై డిఎంహెచ్వో తనిఖీలు





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 8

ఆదివారం కొత్తగూడెం ప్రాంతంలోని ప్రైవేట్ వైద్య సంస్థలపై జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ( డి యం & హెచ్ ఓ) తనిఖీలు నిర్వహించారు. గాయత్రి నర్సింగ్ హోమ్, యామిని హాస్పిటల్, సిను ఈ ఎన్ టి హాస్పిటల్ తో పాటు చి. రమేష్ (పీఎంపీ), నియోమీ ( పి.ఎం.పి) క్లినిక్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఆసుపత్రులకు క్రింది సూచనలు ఇవ్వబడినవి: ఆసుపత్రిలో అందుబాటు లో ఉన్న వైద్య సేవల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలి. సేవల ధరల జాబితాను ప్రజలకు కనిపించేలా ఉంచాలి. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సూచించిన రేట్ల ప్రకారం మాత్రమే చార్జీలు వసూలు చేయాలి. విధులు నిర్వహిస్తున్న వైద్యుల పేర్ల జాబితాను ప్రదర్శించాలి. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణను సక్రమంగా నిర్వహించాలి. అవసరమైన అన్ని పత్రాలను రిసెప్షన్ వద్ద అందుబాటులో ఉంచాలి. పి ఎం పి ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌ల తనిఖీలో: అధిక శక్తి యాంటీబయాటిక్స్ నిల్వలో ఉన్నట్లు గుర్తించారు. ల్యాబ్ పరీక్షల కోసం రిఫరల్ స్లిప్‌లు జారీ చేస్తున్నట్లు గమనించారు. రోగులకు ఇంజెక్షన్లు ఇస్తున్నట్లు గుర్తించారు. కారణాల వల్ల రెండు పి.ఎం.పిలకు నోటీసులు జారీ చేయబడినవి.6 రోజుల్లోగా వివరణ సమర్పించాలని ఆదేశించబడింది. లేకపోతే తగిన చర్యలు తీసుకోబడతాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ భద్రు ఎంపీహెచ్ఈఓ మోహన్ డిపిఎమ్ఓ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గెలుపు మూడో వార్డ్ అభివృద్ధికి మలుపు

**- మూడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సిద్దెల వెంకటరమణ**

కోదాడ: ఫిబ్రవరి 08(తెలంగాణ పత్రిక)

మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయాలని 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సిద్దెల వెంకటరమణ అన్నారు. ఆదివారం 3వ వార్డులో గడప గడపకు పెద్ద ఎత్తున విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సిద్దెల వెంకటరమణ మాట్లాడుతూ. గడప గడపకు తిరుగుతూ ఓటర్లను కలిసి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అభివృద్దే ధ్యేయంగా ప్రజా సేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని సిద్దెల వెంకటరమణ ఓటర్లను కోరారు .కౌన్సిలర్ గా గెలిపిస్తే పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. 3 వార్డు




ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధులు గట్టిగుండ్ల వెంకయ్య మృతి

మోతె , ఫిబ్రవరి 8 తెలంగాణ పత్రిక



తెలంగాణ సాయుధ పోరాట యోధులు , సిపిఎం సీనియర్ నాయకులు గట్టిగుండ్ల వెంకయ్య (90) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మండల కేంద్రంలోని తన స్వగృహంలో మృతి చెందారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని ఈ ప్రాంతంలో దొరలు , భూస్వాములు , జాగీర్దార్లకు వ్యతిరేకంగా భీమ్ రెడ్డి నరసింహారెడ్డి , మల్లు స్వరాజ్యం , నూకల వెంకట్ రెడ్డి , ఇంద్ల మాల్సుర్ తో కలిసి పోరాటం చేశాడు. అనంతరం సిపిఎం పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేసి తన కుమారుడైన గట్టిగుండ్ల వీరయ్యను పార్టీ పూర్తి కాలం కార్యకర్తగా పార్టీకి అంకితం చేశారని అన్నారు. గ్రామంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినప్పటికీ పార్టీ మారకుండా చనిపోయేంతవరకు నీతిగా నిజాయితీగా సిపిఎం పార్టీలో కొనసాగారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సిపిఎం సీనియర్ నాయకులు గట్టిగుండ్ల వెంకయ్య మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. ఆదివారం ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. తన జీవితాంతం కమ్యూనిస్టు నాయకుడిగా పనిచేశారని , ఆయన కుటుంబాన్ని మొత్తం సిపిఎం పార్టీలో కొనసాగే విధంగా కృషి చేశారని , ప్రజా ఉద్యమాలకు తన కుమారుడిని అందించిన గొప్ప నాయకుడు గట్టిగుండ్ల వెంకయ్య అని అన్నారు. సంతాపం తెలిపిన వారి లో సిపిఎం గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీను , సిపిఎం మండల కమిటీ సభ్యులు చర్లపల్లి మల్లయ్య , కిన్నెర పోతయ్య , మేకల ఉపేందర్ లు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి అబాకస్ పరీక్షలో శ్రీవిద్య పాఠశాల విద్యార్థుల విజయం.

**- జాతీయ స్థాయికి ఎంపికైన హేమన్**




పాపన్న పేట, ప్రతినిధి ఫిబ్రవరి 08:(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర స్థాయి అబాకస్ పరీక్షలో పాపన్న పేట శ్రీ విద్య స్కూల్ విద్యార్థి టి.హేమన్ ద్వితీయ ర్యాంక్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.. హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఇందులో వివిధ జిల్లాలకు చెందిన 580 పాఠశాల నుండి 806 మంది విద్యార్థులు పోటీ పరీక్షలో పాల్గొన్నారు... శ్రీ విద్యపాఠశాల నుండి ఐదు కేటగిరీలలో విద్యార్థులు పాల్గొని పరీక్షలు రాయగా స్టార్ జూనియర్ లెవెల్ వన్ లో హేమన్ ద్వితీయ ర్యాంక్ సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు.. హార్దిక్ రామ్ ఫోర్త్ ర్యాంక్ సాధించారు. స్టార్ జూనియర్ లెవల్ త్రీ లో రోహిత్ జీనియస్ బహుమతి సాధించారు.. జూనియర్ క్యాటగిరి వన్ లో ఆర్. శ్రీజ తృతీయ ర్యాంక్ సాధించిగా. జూనియర్ కేటగిరి లెవెల్ 2 లో షీజా తనహి తృతీయ ర్యాంక్ సాధించింది.. .రాష్ట్ర స్థాయి లో జరిగిన పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా. కరస్పాండెంట్ నీఠలాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయురాలు దుర్గ, ప్రియాంక. స్రవంతి. వనజ. పల్లవి. వసుంధర. నిర్మల అపూర్వ. కృష్ణవేణిలు అభినందించారు.

# తూతూ మంత్రంగా భవన నిర్మాణం పనులు

**- భవన పిల్లర్లు పెచ్చులూడటం మరియు గోడలు బీటలు వారడం**

**- చెట్ల కింద గ్రామ సభలు పనులు**



నార్సింగి ఫిబ్రవరి 08 తెలంగాణ పత్రిక




మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని భీంరావు పల్లి లో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం తేదీ 25 సెప్టెంబర్ 2020 లో అప్పటి ఆర్థిక మంత్రి హరీష్ రావు,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి లు శంకుస్థాపన చేశారు.అయితే దౌల్తాబాద్ పరిసరాల ప్రాంతానికి చెందిన చత్ర సింగ్ అనే కాంట్రాక్టర్ నిర్మాణ కాంట్రాక్ట్ ను దక్కించుకుని నిర్మాణం పనులు మొదలు పెట్టారు. నిర్మాణం మొదలయ్యి 5 సంవత్సరాలు గడిచిన నూతన పంచాయతీ భవన నిర్మాణం ఇంకా కొనసాగుతూనే ఉంది.ఇప్పటి వరకు పూర్తి కాలేదు.భవన స్లాబ్ గోడలకు ప్లాస్టరింగ్ వరకు మాత్రమే పనులను చేసి సదరు కాంట్రాక్టర్ నిలిపి వేశారు.జరిగిన నిర్మాణం కూడా నాణ్యతా ప్రమాణాలను గాలికి వదిలేసినట్లు నాసి రకం పనులతో భవన్ నిర్మాణం జరిగింది.భవనం పనులు పూర్తి కాకుండానే భవన పిల్లర్లు పెచ్చులూడటం మరియు గోడలు బీటలు వారడం మొదలయ్యింది. ద్వారాల కోసం ఏర్పాటు చేసిన చౌకట్ లు కూడా పైన ఒక పరిణామంలో ఉంటే కింద ఒక పరిణామంలో ఉంది డోర్ బిగించలేని స్థితి లో స్లాబ్ గోడలు ముప్పై వంకర్లు పోతూ ఇది నిర్మించింది.అసలు పని మంతులేనా మేస్త్రిలేనా అని ముక్కున వేలుసుకునేలా ఉన్నాయి.ఐదు సంవత్సరాల కాలం నుంచి భవన నిర్మాణం పూర్తి కాకపోవడం ఇంకా నిర్మాణ దశలోనే ఉండడం జరిగిన నిర్మాణం కూడా నాసి రకంగా తూతూ మంత్రంగా ఉండడంతో గ్రామస్తులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఎన్నిక అయిన పాలకవర్గం కార్యకలాపాలు కొనసాగించడానికి స్వంత భవనంలో వీలు లేకుండా పోవడం తో పాఠశాల లోనే ఒక గది లో అందుకునే తరగతులు కూడా జరుగుతున్నాయి పనులు చేస్తున్నారు.గ్రామ సభ ఇతర కార్యక్రమాలకు స్థలం లేక చెట్ల కింద నిర్వహిస్తున్నారు.తమకు గ్రామ పాలన చేయడంలో ఇబ్బందులు అవుతున్నాయని చెట్ల కింద సభలు పనులు చేసుకోవాల్సి వస్తుందని సదరు కాంట్రాక్టర్ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక నూతన సర్పంచ్ కిష్ట జనార్ధన్ కోరుతున్నారు.

## చక్రపురి కాలనీలో కబ్జాల తొలగింపు: రూ.100 కోట్ల ఆస్తుల రక్షణ



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 8 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీ సమీపంలో అక్రమంగా ఆక్రమించుకున్న పార్కు స్థలాన్ని గ్రేటర్ హైదరాబాద్, హైడ్రా అధికారులు సంయుక్తంగా స్వాధీనం చేసుకున్నారు. సర్వే నెంబర్ 135లో ఉన్న సుమారు 1,253 గజాల పార్కు స్థలాన్ని కృష్ణంరాజు అనే వ్యక్తి బౌన్సర్ల సహాయంతో కొంతకాలంగా అక్రమంగా ఆక్రమించి ఆధీనంలో ఉంచుకున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో గ్రేటర్ హైదరాబాద్, హైడ్రా, పోలీసులు, రెవెన్యూ, హుడా అధికారులు కలిసి ప్రత్యేక చర్యలు చేపట్టారు. 15 జేసీబీల సాయంతో అక్కడి అక్రమ నిర్మాణాలను తొలగించారు. సుమారు 40 ఏళ్ల క్రితం హుడా అనుమతులతో ఏర్పాటు చేసిన చక్రపురి లేఔట్ను ఓ ప్రైవేటు వ్యక్తి రౌడీల సహాయంతో దౌర్జన్యంగా కబ్జా చేసి దాదాపు నాలుగు ఎకరాల భూమిని ఆక్రమించినట్లు విచారణలో తేలింది. ఈ చర్యల ద్వారా సుమారు రూ.100 కోట్ల విలువైన రోడ్లు, పార్కు స్థలాలను హైడ్రా కాపాడినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న పార్కు స్థలానికి సరిహద్దులు గుర్తించి కంచె ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీగా హైడ్రా, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం.....



ఆమనగలు ఫిబ్రవరి 8 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన అయిల్ చెన్న కిష్టమ్మా మృతి చెందిన విషయాన్ని మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి 3000/-లి సహాయము అందజేశారు మరియు లితలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ గారు 2000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని కలిపి మొత్తం 5000 రూపాయలు అందజేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పసుల మల్లేష్, జంగారెడ్డిపల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తిరుమణి యాదయ్య గౌడ్, తిరుపతయ్య, మీసాల మధు, తిరుమణి యాదయ్య గౌడ్, పబ్బతి సుధాకర్, పబ్బతి రమేష్, కృష్ణయ్య, కృష్ణ, వీరయ్య, మీసాల మహేష్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డు బీజేపీ అభ్యర్థి పెద్దారి విందు విస్తృతంగా ప్రచారం..



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) ఫిబ్రవరి 08

కల్వకుర్తి మున్సిపాలిటీ 15వ వార్డు బీజేపీ అభ్యర్థి పెద్దారి విందు బరిలో నిలిచారు.ఆదివారం రోజున వార్డులో తన కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని పెద్దారి విందు ఓటర్లను అభ్యర్థించారు. వార్డులో తాగు నీరు సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్డులు మెరుగు పరుస్తానన్నారు. యువతిగా మీ ముందుకు వస్తున్నానని ఆశీర్వదించాలని ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ అభ్యర్థి పెద్దారి విందు అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

- అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి
- పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్
- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 08, తెలంగాణ పత్రిక

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించి అధికారులు, సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తి చేశామని తెలిపారు.

**ప్రణాళిక ప్రకారం ముందుకు..**

మున్సిపల్ ఎన్నికల కోడ్ విడుదల అయిన వెంటనే ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పక్కా ప్రణాళిక ప్రకారం..అధికారులు సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించి, పూర్తి చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పక్కాగా చేసేలా ప్లాన్ రూపొందించారు. సిరిసిల్ల, వేములవాడ లోని సినారె కళామందిరాల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ అండ్ కౌంటింగ్ కేంద్రాల్లో ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. సిరిసిల్ల, వేములవాడలోని స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ చెక్ పోస్టులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పలుమార్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**పీపీటీ ద్వారా శిక్షణ**

ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అలాగే సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారు. సిరిసిల్ల, వేములవాడలోని మున్సిపల్ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి.. కావలసిన ఫారాలను అందుబాటులో ఉంచి ఓటు హక్కు వినియోగించుకునేలా సౌకర్యాలు కల్పించారు. ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పరిశీలించి.. దివ్యాంగులకు ర్యాంపు, అధికారులు, సిబ్బందికి కనీస వసతులు కల్పించేలా ఆదేశాలు ఇచ్చారు.

**67 వార్డులు.. లక్ష 20వేలకు పైగా ఓటర్లు..**

జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు ఉన్నాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయి. మొత్తం కలిసి 67 వార్డులు ఉన్నాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేములవాడ మున్సిపల్ పరిధిలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 283 (సిరిసిల్ల 170, వేములవాడ 113) మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు ఉన్నారు.మొత్తం ఓటర్లు 40,877 మంది ఉన్నారు. రెండు మున్సిపాలిటీలో కలిపి 1,22,836 మొత్తం ఓటర్లు ఉన్నారు.

**ఎన్నికల అధికారులు..**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 12 కలిపి మొత్తం 27 మందికాగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో 12 కలిపి మొత్తం 27 మందిని నియమించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో కలిపి జోనల్ ఆఫీసర్స్ 21, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు 4, స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ లు 12 ఏర్పాటు చేశారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు 140, వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులను 70 మందిని నియమించారు. రెండు మున్సిపాలిటీలలో కలిపి ఏపీఓలు మొత్తం 210 మందిని నియమించారు. ఓపీఓలు మొత్తం 630 మందిని నియామకం చేసారు.

**అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది కలిపి 400, వేములవాడ మున్సిపల్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది కలిపి 300.. మొత్తం 700 మందిని నియమించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు.



**ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా..**

ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుండి .. ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ కింద చూపిన ప్రత్యామ్నాయ ఫొటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఆధార్, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్‌పిఐ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలి.

**ఓటు హక్కు ను వినియోగించుకోవాలి**

ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలి. మున్సిపల్ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి.

## ఐదు మున్సిపాలిటీలో విజయడంకా మోగిస్తాం కెసిఆర్ గారికి బహుమతిగా అందిస్తాం

- ఇంటింటి ప్రచారంలో గూడెం మధుసూదన్ రెడ్డి..

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 8 తెలంగాణ పత్రిక



పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి బహుమతిగా అందిసామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని బచ్చుగూడెం, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ వార్డుల్లో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరైన రోడ్ షోలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రుద్రారం, ఇస్నాపూర్ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ది కాలంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలో ప్రతి వార్డును అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దామని అన్నారు. ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీకి అనూహ్య మద్దతు లభిస్తోందని.. ఐదు మున్సిపాలిటీలలో భారీ విజయం నమోదు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంద్రేశం ఇస్నాపూర్ మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరు

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 8 తెలంగాణ పత్రిక



ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని బచ్చుగూడెం, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామాల్లో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావుతో కలిసి ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్, మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఏరోళ్ళ శ్రీనివాస్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు మండల ఇంచార్జ్, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని, బూతు పురాణం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆరోపించారు. చిట్కుల్ బచ్చుగూడెం మార్గంలో బ్రిడ్జి నిర్మాణం బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని, రోడ్డు విస్తరణతో పరిసర ప్రాంత భూముల విలువలు పెరిగి అభివృద్ధి వేగవంతమైందని తెలిపారు. చిట్కుల్ నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించి ఆరు గ్యారంటీల పరిస్థితి ఏమైందో ప్రజలు అడగాలని పిలుపునిచ్చారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, మౌలిక వసతులు కల్పించలేని చేతగాని ప్రభుత్వమిదని వ్యాఖ్యానించారు. మరుగున పడిన గ్రామాలు, కాలనీలను తిరిగి అభివృద్ధి పథంలో నడిపించాలంటే అది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ సారే, బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, చిట్కుల్ మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్వీ నాయకులు మేరాజ్ ఖాన్, పృథ్వీరాజ్, గ్రామ యువకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హరీష్ రావుకు హాట్ వార్నింగ్

- గజ్వేల్ నియోజకవర్గంలో "గో బ్యాక్" నినాదాలు చేస్తూ చెప్పులు విసిరిన ప్రజలు
- మల్లన్న సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో తీవ్ర ఉద్రిక్తత
- కాలనీకి హరీష్ రావు రావద్దంటూ పెద్దపెట్టున నినాదాలు
- లాఠీ ఛార్జీ చేసిన పోలీసులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో మాజీ మంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులు హాట్ వార్నింగ్ ఇచ్చారు. శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మల్లన్నసాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో టిఆర్ఎస్ ప్రచారంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పునరావాస కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్‌లో మాజీ మంత్రి హరీష్ రావు ప్రచారానికి వస్తున్నారని తెలిసి ప్రచారం వద్దకు కాంగ్రెస్ నాయకులు, రావాల్సిన ప్యాకేజీ అందకుండాతీవ్ర అసహానానికి లోనైన ప్రజలు తరలివచ్చారు. ప్రాజెక్టు నిర్మాణం పేరుతో తమను నిండా ముంచారని, తమ వ్యవసాయ భూములన్ని పోవడంతో రోడ్డున పడి, అడ్డా మీద కూలీలుగా మారామన్నారు. మా బ్రతుకులో దుర్భరమైన పరిస్థితులు తలెత్తాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రచారం ప్రారంభం కావడంతో




ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ నాయకులు,ప్రజలు హరీష్ రావు గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులపై చెప్పులు విసరడంతోబిఆర్ఎస్ నాయకులు తిరిగి కాంగ్రెస్ నాయకులపై విసిరారు. ఆందోళన తీవ్రమవుతుండడంతో సిఐలు రవికుమార్, రవిరాజు, ముక్యం రాజుల ఆధ్వర్యంలో పోలీసులు లాఠీచార్జి చేసి కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులను, ప్రజలను చెదరగొట్టారు.

# జాతర ఏర్పాట్లలో బాగంగా ఏడుపాయల లో క్షేత్రస్థాయి పర్యటన

- ముమ్మరంగా వివిధ శాఖల ద్వారా చేపడుతున్న ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 08 ఫిబ్రవరి

తెలంగాణ రాష్ట్రములోనె రెండవ అతిపెద్ద జాతరగ పెరుపోంధిన ఏడుపాయల వన దుర్గామాత జాతర మహాశివరాత్రి సందర్బంగా సామాన్య భక్తులకు సౌకర్యార్థం వివిధ శాఖల ద్వారా చేపడుతున్న ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో ఏడుపాయల జాతర ఏర్పాట్లు, పనుల ప్రగతిని, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు.ఆలయ పరిసర ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, త్రాగునీటి సౌకర్యార్థం ఇంట్రా గ్రిడ్ సంపు , భక్తులు స్థానాలు ఆచరించే దగ్గర, బార్కేడింగ్ , తాత్కాలిక మరుగుదొడ్లు సౌకర్యాలను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతర సమయం దగ్గర పడుతున్నందున పనుల్లో వేగం పెంచి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఫిబ్రవరి 15 మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఏడుపాయలలో జరిగే అతి పెద్దజాతరకు లక్షలాది మంది భక్తులు తరలి రానున్నందున అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు జాతరలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని, పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి చెత్తా చెదారం తరలించేందుకు గ్రామ పంచాయతీ వాహనాలను ఉపయోగించుకోవాలన్నారు.త్రాగునీటికి సంబంధించి నల్లా/ట్యాప్ బిగించి ట్రయల్ రన్



నిర్వహించి సిద్ధంగా ఉంచాలన్నారు. జాతర పరిసర ప్రాంతాలతో పాటు నదీపరీవాహక ప్రాంతాల ఇరుపక్కల ఎస్ఈడీ విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.జాతర గడువు సమీపిస్తున్న తరుణంలో ఆయా శాఖల ద్వారా చేపడుతున్న సౌకర్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని సకల సౌకర్యాలతో ప్రతి సామాన్య భక్తుడు వనదుర్గ అమ్మవారి దర్శన భాగ్యంతో పునీతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, రోడ్ల భవనాల శాఖ ఈ.ఈ వేణు, ఇంట్రా గ్రిడ్ నాగభూషణం, మిషన్ భగీరథ ఈ.ఈ సంపత్ కుమార్, పంచాయతీరాజ్, ఈ. ఈ నరసింహ చారి, సంబంధిత ఆలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు

- గొడవలకు పాల్పడితే నాన్-బైలబుల్ కేసులు నమోదు
- ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 08 ఫిబ్రవరి

ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు తెలిపారు.మెదక్ జిల్లా పరిధిలోని మెదక్, రామాయంపేట్, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీలలో జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ నిఘాను మరింత బలోపేతం చేసినట్లు చెప్పారు.ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, అనవసర గొడవలకు పాల్పడితే నాన్-బైలబుల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. నాలుగు మున్సిపాలిటీ కేంద్రాల్లో సుమారు 600 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహణకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. మొత్తం 75 వార్డులకు గాను 150 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అందులో 21 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుత ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్నవారు, గతంలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లను ముందుగానే గుర్తించి, సుమారు 1206 మందిపై ముందస్తుగా బైండోవర్ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లాలో విస్తృత తనిఖీలు చేపట్టడం ద్వారా నేటి వరకు 2,69,000 రూపాయల నగదు, 40 కేసుల్లో సుమారు 5,23,250 రూపాయల విలువగల 557.44 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా రూ. 3,36,000 విలువగల 336 గ్రాముల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే రూ. 9,25,250 విలువగల ఫ్రీబీస్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం




స్వాధీనం చేసిన వస్తువుల విలువ రూ. 20,54,660 గా ఉన్నట్లు తెలిపారు.ఎంసీసీ ఉల్లంఘించిన వ్యక్తులపై 6 కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు.సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు జిల్లా పోలీస్ శాఖ కు సహకరించాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పరకాల /గీసుకొండ/ ఫిబ్రవరి 8 తెలంగాణ పత్రిక

గీసుకొండ హైస్కూల్, ఎస్సెస్సీ 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని, కొనాయమాకులలోని పి యస్ ఆర్ గార్డెన్స్ లో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో గీసుకొండ హైస్కూల్ లో పనిచేసిన ఆనాటి పూర్వపు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మోరె రాజేశ్వర్ రావు, ఉపాధ్యాయులు జక్కోజు చంద్రశేఖర్ రావు, ఎం డి జె రెహమాన్ కర్ణకంటి రాంమూర్తి పాల్గొనగా పూర్వ విద్యార్థులు తాటికొండ నరేందర్, ఆసం లింగమూర్తి, యంబాడి నర్సింహస్వామి, సయ్యద్ ఇర్ఫాన్, బోడకుంట్ల రాజు,నర్శెట్టి రాజు, బిట్ల శివప్రసాద్, గుడిమెట్ల శ్వేత, ముల్క శ్రీదేవి, యంబాడి రాణి, అల్లె శ్రీలత, దౌడు ప్రభావతి, తుప్పరి రమాదేవి, రజిత తదితర 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు చదువుకున్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇకపై ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అందరూ సంఘటితంగా ఆపన్న హస్తం అందించాలని తీర్మానించుకున్నారు.



# ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

- మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్లను పర్యవేక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 8

జగిత్యాల పట్టణంలోని మెప్మా భవనంలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్ల ను జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్ పర్యవేక్షించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ పేపర్ల ధృవీకరణ చేపట్టినట్లు తెలిపారు. నిర్దేశిత ఎన్నికల నిబంధనల ప్రకారం పరిశీలన ప్రక్రియ కొనసాగిందని తెలిపారు.బ్యాలెట్ పేపర్ల సీల్‌లు మరియు సీరియల్ నంబర్లను తనిఖీ చేశారు. సంబంధిత రికార్డులతో బ్యాలెట్ పేపర్ల వివరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, ఎన్నికల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# చాయ్ హోటల్ కాడి ముచ్చటగా మారిన ఇస్నాపూర్ ఎన్నికలు

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 8 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం రోజురోజుకీ వివాదాస్పదంగా మారుతోంది. ఓటర్ల ముందుకు వెళ్లి తమ పనితీరును వివరించలేని కొన్ని ప్రత్యర్థి వర్గాలు డబ్బు, దౌర్జన్యాలనే ఆయుధాలుగా మలుచుకుంటున్నారన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఒక పార్టీకి చెందిన అభ్యర్థి ఎన్నికల తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. అభివృద్ధి గురించి చెప్పుకునే పరిస్థితి లేక అక్రమ మార్గాలను ఆశ్రయిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. గత ఆదివారం ముదిరిన కోళ్ల చికెన్ పంపిణీ చేశారన్న ఆరోపణలు వినిపించగా, ఈ ఆదివారం తయారీలోనే రిజెక్ట్ అయిన చీరలను పంపిణీ చేస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. అంతేకాదు, చాటుగా డబ్బులు ఇస్తూ సీక్రెట్ కెమెరాలతో వీడియోలు తీసి ఓటర్లను బెదిరిస్తున్నారన్న ఆరోపణలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. స్థానికేతరులను తీసుకొచ్చి వారికి మద్యం, భోజనాలు అందించి, వార్డులో కార్లతో హడావిడి చేయిస్తూ కాలనీలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇతర పార్టీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి వస్తే అడ్డుకోవడం, దాడులకు పాల్పడటం వంటి ఘటనలను ప్రజలు కళ్లారా చూశామని చెబుతున్నారు. "ఇంతకే ఈ స్థాయిలో ఆగడాలు సాగుతుంటే, పొరపాటున గెలిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవడానికే భయంగా ఉంది" అని ఓటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలతో ప్రజల్లో భయం, అసంతృప్తి పెరుగుతోందని, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ గెలిపించకూడదని ఓటర్లు నిర్ణయించుకున్నట్టు స్థానికంగా చర్చ సాగుతోంది.

# 8వ వార్డు అభివృద్ధికై గడపగడప ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిశెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్.



కోదాడ :ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక)

8వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్అభ్యర్థి రామిశెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్ గడపగడప ప్రచారాన్ని నిర్వహించి ప్రచారంలో మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని వార్డు ప్రజలకు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు వార్డులో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ



చండూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 08

మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో కాంగ్రెస్ ప్రచారం హోరెత్తింది. వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బుసపాక వాసు, కోడి శ్రీనివాసులు,ప్రచారంలో పాల్గొన్నారు .మద్దతుగ కాంగ్రెస్ శ్రేణులు భారీగా కదలిరావడంతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. హాజరయ్యారు. ఆయన రాకతో అక్కడ ఉన్న ప్రచార కాంగ్రెస్ కార్యకర్తల్లో, అభిమానుల్లో నూతనోత్సాహం వెల్లి విరిసింది.నాయకులంత కలిసి చేయి గుర్తు ఓటు వేయాలని అభ్యర్థిం చారు. సంపూర్ణ సహకారం, అండదండలతో అభ్యర్థి వాసు, ప్రచారంలో దూసుకు పోతున్నారు. వార్డు ప్రజల నుండి వస్తున్న విశేష స్పందన, ముఖ్య నాయకుల మద్దతు చూస్తుంటే ఈ ఎన్నికల్లో 2వ వార్డు నుంచి గెలుపు ఖాయమని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## 25వ వార్డులో కనకదుర్గ ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,

**- 25వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నాడెం విమల శాంతి కుమార్**

నర్సంపేట ఫిబ్రవరి తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణంలో 25వ వార్డు కనకదుర్గ దేవాలయంలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, నాడెం విమల శాంతి కుమార్ ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం ఉన్నటువంటి రౌడీయిజం మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో చిగురించిందని దానిని నిర్మూలించాలంటే ప్రజలు తమ ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌన్సిలర్లకు బుద్ధి చెప్పాలని అన్నారు, ప్రపంచ రికార్డుకు ప్రసిద్ధి చెందిన సభలకు నాయకత్వం వహించిన నేను గుండాయిజానికి రౌడీయిజానికి వ్యతిరేకంగా మాట్లాడినందుకు నన్ను నర్సంపేట నుండి ఉరికించి కొడతానని విలువలు లేని మాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు.. గోదావరి నీటినీ పాకాలకు తీసుకొచ్చి ప్రాజెక్టు కట్టి ఆ నీటితో మీపాదాలు కడిగిన టిఆర్ఎస్ బిడ్డను నేను, మీలాగా నీతి తప్పిన మాటలు మాట్లాడాను అని అన్నారు. 25వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిని నాడెం విమల శాంతి కుమార్ కార్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరు ఈ కార్యక్రమంలో లెక్కల విద్యాసాగర్ రెడ్డి,బి ఆర్ టి యు గోనెల యువరాజ్, కోఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్రావు, ఉద్యమకారుడు పులిగిల్ల యాదగిరి, పెండ్యాల యాదగిరి, జినుకల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచన చేయండి అవకాశం ఇవ్వండి

**- కల్లెట్ల చంద్రకళ మారయ్య**




చందూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 08

మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో కాంగ్రెస్ ప్రచారం హోరెత్తింది. వార్డు కౌన్సిలర్ అభ్యర్థి, కోడి శ్రీనివాసులు,ప్రచారంలో పాల్గొన్నారు .మద్దతుగ కాంగ్రెస్ శ్రేణులు భారీగా కదలిరావడంతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. హాజరయ్యారు. ఆయన రాకతో అక్కడ ఉన్న ప్రచార కాంగ్రెస్ కార్యకర్తల్లో, అభిమానుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. నాయకులంత కలిసి చెయ్యి గుర్తు ఓటు వేయాలని అభ్యర్థించారు. సంపూర్ణ సహకారం, అండదండలతో అభ్యర్థి కాంగ్రెస్, ప్రచారంలో దూసుకుపోతు న్నారు. వార్డు ప్రజల నుండి వస్తున్న విశేష స్పందన, ముఖ్య నాయకుల మద్దతు చూస్తుంటే ఈ ఎన్నికల్లో 1వ వార్డు నుంచి గెలుపు ఖాయమని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## జీడిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ముధోల్: 07 ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

మండలంలోని విట్టోలి, విట్టోలి తండా గ్రామాల్లో ఆదివారం భైంసా పట్టణం లోని ప్రముఖ జీడిఆర్ మెమోరియల్ ట్రస్ట్ (కృష్ణ మల్టీ హాస్పిటల్) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సర్పంచ్ లు రుచిత- దిగంబర్, జయశ్రీ - కాంతారావు లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో సివిల్ సర్జియన్ డాక్టర్ దామోదర్ రెడ్డి, రాజేశ్వర్ రావు,ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్, శ్రీ వైద్య నిపుణులు దీప జాదవ్, ఆర్థొఫెటెక్ ప్రీతమ్, వైద్యులు సుమలరెడ్డి, సూర్యకాంత్, పవన్ జాదవ్ లు వైద్య సేవలు అందించనున్నా రన్నారు. ఉచిత వైద్య శిబిరంలో రోగులకు బీపీ,షుగర్, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక పరీక్షలతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు చేసుకోవాలని కోరారు.

## మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు



ముధోల్: 08 ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ మల్లన్న దేవుని హుండీని లెక్కించారు. మల్లన్న జాతర కు మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. దీంతో హుండీ లెక్కింపులో రూ.67417 నగదు తోపాటు 14గ్రాముల బంగారం,250 గ్రాముల వెండి భక్తులు సమర్పించిన కానుకల రూపంలో వచ్చినట్లు వీడిసి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామ్ చందర్ రెడ్డి,ఉప సర్పంచ్ మేదరి భూమన్న,మాజీ సర్పంచ్ లు నిమ్మ పోతన్న, దత్తాత్రేయ, వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, నాయకులు రావుల గంగారెడ్డి సాయం రెడ్డి, సుధాకర్ యాదవ్,ముధోల్ తాలూకా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి కే. గురు ప్రసాద్ యాదవ్ గ్రామ ప్రజలు ఆలయ పూజారులు పాల్గొన్నారు.

## ఆశతో కాదు ఆశయంతో వస్తున్న మీ బిడ్డగా నన్ను ఓటు వేసి దీవించండి

**- 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కందికొండ (బడుగు) సంధ్యారాణి శ్రీనివాస్**

నర్సంపేట ఫిబ్రవరి తెలంగాణ పత్రిక

పదవి కోసం రాలేదు మన వార్డు ప్రగతి కోసం వచ్చాను మీరు ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా ఆశతో కాదు ఆశయంతో వస్తున్న నీ బిడ్డగా నన్ను ఓటు వేసి దీవించండి 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కందికొండ (బడుగు) సంధ్యారాణి శ్రీనివాస్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయంలో జరిగిన అభివృద్ధె తప్ప, రెండు సంవత్సరాల పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని పేరుకి డబ్బా కొట్టుడు తప్ప చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. మీ ఇంటి ముంగిట నిలబడి మీ మాట వింటూ మీ సమస్యను నా సమస్యగా భావించి నా వంతుగా కృషి చేస్తానని , మీ చెల్లెగా మీ మద్యే ఉండే అవకాశం ఇవ్వండి కార్ గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యమకారులు డాక్టర్ పులి సురేష్, మాజీ కౌన్సిలర్ ధారంగుల నగేష్ రజిత,




ఐదవ వార్డు ఇన్చార్జి తోటకూరి రాజు, గన్నారపు కుమార్ పోలెపాక జాన్సన్ , రాపోలు శ్రీను, సంపంగి సాలయ్య ,చిలుక కుమార్ ,రాపోలు రవీందర్ ,గండు లక్ష్మయ్య ,కందికొండ సాంబయ్య ,కందికొండ కుమార్ ,కందికొండ సమ్మయ్య ,రాపోలు సమ్మయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# చండూరు వార్డులో విస్తృతంగా పర్యటించిన

**- తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్**
**- మున్సిపాలిటీని అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ పార్టీయే .**

చందూరు ఫిబ్రవరి 8 తెలంగాణ పత్రిక

చందూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బీఆర్ఎస్ తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులో విస్తృతంగా పర్యటించారు. పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ... పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ చందూరు. మున్సిపాలిటీలో కనబడుతున్న అభివృద్ధి అంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినదేనని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యేకు మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిపై ఏమాత్రం ధ్యాస లేదని, ఆయన ధ్యాస అంతా కేవలం మంత్రి పదవి దక్కించుకోవడం పైనే ఉందని ఎద్దేవా చేశారు. ప్రజలు అభివృద్ధి వైపు నిలబడాలని, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు ఓటర్లను అభ్యర్థిస్తూ.. తమను గెలిపిస్తే వార్డులను అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తామని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో




వార్డుల వారీగా బీఆర్ఎస్ కౌన్సిలర్స్ అలాగే, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, నాయకులు బొడ్డు సతీష్ గౌడ్, పెద్దగోని వెంకన్న, తెలుకుంట్ల జానయ్య, రావిరాల నగేష్, రాంగోపాల్, రవి తదితరులు పాల్గొని ప్రచారాన్ని హోరెత్తించారు.

## మాటలు కోటలు దాటుతున్నాయి ఆచరణ గుమ్మం డాటడం లేదు

**- గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎన్నికల స్టంట్**
**- చర్ల ఫిబ్రవరి 8తెలంగాణ పత్రిక ప్రతి నిధి.**
**- సిపిఎం పార్టీ చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు**
**- ఒక ప్రకటనలో తెలిపారు కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ లకు 3000 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి ఉంది**
**- రూ.259,36 కోట్లను విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించింది**

ఫిబ్రవరి 8 తెలంగాణ పత్రిక

ఈ నిధులు విడుదలకు పంచాయతీ ఎన్నికలను ముడి పెట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆక్రవుతును ముగించింది నిధుల ఇమ్మనికోరింది. కేంద్రం మళ్లీకొరి పెట్టింది ఇప్పటికే పెండింగ్ లో ఉన్న రూ.2.740 కోట్లకు సంబంధించి ఆ ప్రకటనలో కనీసం ప్రస్తావించకపోవడం కేంద్రం ఇచ్చింది కేవలం 8.66 శాతం మాత్రమే కావడం పెండింగ్ సొమ్ము గురించి ప్రస్తావిం చని కేంద్రమంత్రి కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఎంత సొమ్మును గ్రామపంచాయతీ లకు ఇచ్చారు అని చెప్పాల్సిన అవసరం ఉంది. గ్రామ అభివృద్ధి కోసం రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలకు నిధులు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే దీనిపై ఎవరి దయా దాక్షలకు తావులేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తరువాత ఐదేళ్ల కాలంలో రూ.5 వేల కోట్లు ఇచ్చామని కేంద్రంలోనే బిజెపి సర్కారు గొప్పగా చెబుతుంది కానీ పంచాయతీల్లో పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు భవన నిర్మాణాలు వాటి అభివృద్ధి పనులు పెరిగాయి కొన్నిటికి మరమ్మతులు చేయాలి ఉంది. గ్రామంలో పేదల అవసరాలు పెరుగుతున్నాయి కానీ కేంద్రం ఏడాదికి కేవలం 1000 కోట్లు మాత్రమే ఇస్తుండటంతో గమనార్హం. ఆ మాత్రా నికి రాష్ట్రానికి చెందిన 8 మంది పార్లమెంటు సభ్యులు వారిలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండటం సంతోషం వ్యక్త చేస్తుండటం విడ్డూరంగా ఉందని అధికార పార్టీ నేతలు ఆక్షేపిస్తు న్నారు ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో దీని ప్రచారాస్త్రంగా వాడుకోవాలని భావిస్తున్నారు దానిలో భాగంగానే కేంద్ర మంత్రి. జీ కిషన్ రెడ్డి కేంద్ర ఇచ్చిన 259.36 కోట్ల కే ధన్యవాదాలు చెబుతున్నారు. నిధులు తీసుకురావడంలో వైఫల్యం చెందుతున్న కేంద్ర మంత్రులు 260 కోట్లు ఇచ్చి మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేటు ఎన్నికల్లో మేము నిధులు ఇచ్చామని చాలా




ఆర్భాటంగా మంత్రి కిషన్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు కానీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి మంత్రి బృందంతో పోయి ప్రధాన మంత్రిని కలిసి పంచాయతీ శాఖ కేంద్ర మంత్రుల్ని కలిసి విన్నపించు కున్నారు వారి యొక్క చేసిన కృషి వల్ల ఆ కొద్దిపాటి నిధులు వచ్చాయి కానీ కేంద్ర మంత్రులు ఆ నిధులు మేమే తీసుకొచ్చా మని చెప్పుకోవటం చాలా బాధాకరం విషయం కేవలం 259.36 కోట్ల కే పరిమితం దానికి ధన్యవాదాలు చెబుతూ శుద్ధిరక ప్రకటన విడుదల చేయటం రాజకీయంగా చర్చనీయస మయింది గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎంత ఖర్చు అయితే అన్ని నిధులు ఇవ్వాలనే సహజ ధర్మని కూడా కేంద్రం వైఫల్యం విమర్శలు వినిపిస్తున్నాయి అదే సమయంలో కేంద్రం బడ్జెట్లో గ్రామ పంచాయతీలకు చేస్తున్న కేటాయింపులు విడుదల అవుతున్న నిధులకు మధ్య భారీ ఆర్థిక అంతరం ఉండటం గమనార్హం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి పంచాయతీల పెండింగ్ బకాయిలు ఇవ్వాలంటూ సంవత్సరాల ముగియడానికి మరో నెల రోజులు గడువు ఉంది అనం గా కేంద్ర ప్రభుత్వం ఈనెల 6 తేదీ తొలి విడతగా 259.36 కోట్లను విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. ఇది ఆసరాగా బిజెపి మంత్రులు తీసుకొని మున్సిపాలిటీ కార్పొరేట్ ఎన్నికల్లో గ్రామపంచాయతీ కి ఎన్ని కోట్లు రూపాయలు ఇచ్చాము మేము అని చెప్పుకుంటున్నారు కానీ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి వారు. పడ్డ ఇబ్బందులు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని అన్నారు.

# ఎంఐఎం పార్టీ అబ్దుల్ రషీద్ ప్రభంజనం

**- 21 వ వార్డులో ఎంఐఎం పార్టీకే ప్రజల మద్దతు**

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 8 బోధన్ మండలం:

బోధన్ మున్సిపల్ ఎన్నికల వేళ పట్టణంలోని 21 వ వార్డులో ఎంఐఎం అభ్యర్థి. అబ్దుల్ రషీద్ ప్రచారం జోరుగా సాగుతోంది. బోధన్ మున్సిపల్ ఎన్నికల వేళ పట్టణంలో రాజకీయం వేడెక్కింది. 21 వ వార్డులో ఎంఐ ఎం కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అబ్దుల్ రషీద్ కు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. వస్తున్న తనను 21వార్డు కౌన్సిలర్గా భారీ మెజారిటీతో,గెలిపించాలని వేడుకుంటున్నారూ. పేదల పట్ల ఎనలేని మమకారం కలిగిన అబ్దుల్ రషీద్ ప్రతినిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే నాయకుడిగా గుర్తింపు పొందారు..ప్రజలకు సేవ చేయాలనే గొప్ప లక్ష్యంతో మీ ముందుకు మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. 21 వార్డు.ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా,సమస్య ఏదైనా తక్షణమే స్పందించే వ్యక్తిగా పేరుంది.ముఖ్యంగా యువత,మహిళలు, వృద్ధులు అన్ని వర్గాల నుంచి స్వచ్ఛందంగా వస్తున్న మద్దతు ఎంఐఎం పార్టీకి ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం అబ్దుల్ రషీద్ బలపరిచిన 21 వ వార్డు ప్రజలు ఎంఐఎం గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని




వేడుకుంటున్నాను. వార్డు అభివృద్ధి నా లక్ష్యంఁడ ప్రజలే నా బలం" అంటూ ఇచ్చిన పిలుపు వార్డంతా మార్మోగుతోంది. 21 వ వార్డులో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న ఈ తరుణంలో అభ్యర్థిగా ఎంఐఎం పార్టీ అబ్దుల్ రషీద్ విజయం ఖాయమనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

# 23 వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి వల్దాస్ స్పందన కిరణ్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి

తెలంగాణ పత్రిక, సూర్యాపేట ఫిబ్రవరి 8

సూర్యాపేట మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పట్టణంలోని 23వ వార్డు రాజీవ్ నగర్ పరిధిలో ఎన్నికల ప్రచారంలోమాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రచారం చేపట్టి, 23 వ వార్డు అభ్యర్థి వల్దాస్ స్పందన కిరణ్ ని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వార్డుప్రజలను కోరారు వార్డు అభివృద్ధి చేసుకోవడానికి వివాదరహితుడుగా ఉన్నటువంటి అభ్యర్థిని గెలిపించుకోండి గతంలో మున్సిపాలిటీలు ఎలా ఉండే ఇప్పుడు ఎలా ఉంది అని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దశ దిశను మార్చాము కెసిఆర్ ఉన్న పది సంవత్సరాలలో అనేక ప్రభుత్వ పథకాలను అమలుచేసి అభివృద్ధి చేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీది. అమలు చేయలేని హామీలను ఇచ్చి మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే అభివృద్ధి కోసం కృషి చేసే నాయకులను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వార్డు అభివృద్ధికి వల్దాస్ స్పందన కిరణ్ సరైన నాయకురాలు అని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే వ్యక్తిత్వం వారిది అని తెలిపారు. వార్డ్ లో తాగునీటి సమస్యలు, రహదారులు, పారిశుధ్యం, కాలనీల అభివృద్ధి, పేదల సంక్షేమం వంటి అంశాల పై భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపై హామీ ఇచ్చారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా ఉండే నాయకత్వం అవసరమని, అలాంటి నాయకత్వాన్ని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వల్దాస్ ఉపేందర్, కిరీటి, వీర్జాల వేణు బలరాం, కల్లేపల్లి మహేశ్వరి, చింతమల్ల జ్యోతి, మొదలగు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ అవినీతి అడ్డా, బిజెపి విభజన రాజకీయాల క్రీడ

- చేయి‘ గుర్తుతోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యం
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి ,ఫిబ్రవరి 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని 8, 12, 31, 33, 34, 35, 36, 37 వార్డులలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదివారంఉధృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన బిఆర్ఎస్ కుటుంబ పాలనను, బిజెపి ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ ప్రసంగం చేశారు. అబద్ధాల బిఆర్ఎస్విభజన బిజెపి రెండింటినీ బంగాళాఖాతంలో కలపాలి మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపు. కాళేశ్వరం వారి ఏటీఎం ధరణి వారి ధనదాహం బిఆర్ఎస్ పై షబ్బీర్ అలీ నిప్పులు. పదేళ్ల కాలంలో నీళ్లు ఫామ్ హౌస్ కు, నిధులు కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్లాయి. నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఆకాంక్షలను కాలరాసి, కేవలం ఒక్క కుటుంబం మాత్రమే లబ్ధి పొందింది. ధరణి పోర్టల్ సామాన్య రైతులకు శాపంగా మారింది,“ అని షబ్బీర్ అలీ విమర్శించారు. బిజెపి - బిఆర్ఎస్ ఒకే నాణేనికి రెండు ముఖాలు బిజెపి ఎమ్మెల్యే వైఖరిని తప్పుబడుతూ, ఢిల్లీలో దోస్తీ - గల్లీలో కుస్తీ పడుతున్నట్లు ఈ రెండు పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయి. బిఆర్ఎస్ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ధరల పెరుగుదలతో సామాన్యుడి నడ్డి విరుస్తూ, మతం పేరుతో రాజకీయాలు చేయడం బిజెపి నైజమని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు భరోసా. సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణను అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని స్పష్టం చేశారు. మార్పు కావాలి - కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ముందుకు సాగాలి కామారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి అభివృద్ధికి బాట వేయాలి. ఈ ప్రచారంలో వార్డు అభ్యర్థులు స్థానిక నాయకులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# మావోయిస్టు నేతకు కన్నీటి నివాళి

కామారెడ్డి, ఫిబ్రవరి 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

స్వగ్రామానికి చేరిన లోకోటి చందర్ మృతదేహం మావోయిస్టు నేత లోకోటి చందర్ అలియాస్ పడకల్ స్వామి ఇటీవల ఎన్కౌంటర్లో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. మూడున్నర దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీలో కీలకంగా పనిచేసిన లోకోటి చందర్ అలియాస్ పడకల్ స్వామి మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా భ భమ్రఘడ్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే చందర్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడానికి ఆయన కుమారుడు లోకోటి రమేష్ శనివారం గడ్చిరోలి వెళ్లారు. ఆదివారం మృతదేహం స్వగ్రామానికి చేరుకోవడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. దశాబ్దాల కాలం పాటు బానిసత్వానికి గురై పీడించబడుతున్న ప్రజల పక్షాన నిలబడిన విప్లవ వీరుడు నేలకొరగడంతో ఇస్రోజీవాడి గ్రామం కన్నీటి పర్యతమైంది. చివరిసారిగా నివాళులర్పించేందుకు వివిధ జిల్లాల నుంచి పౌరహక్కుల సంఘం నేతలు పెద్దఎత్తున గ్రామానికి చేరుకున్నారు.లోకోటి చందర్ మృతదేహం పై పూలమాలలు వేసి నివాళు లర్పించారు.



# డప్పు వాయిద్యాలతో దేవునిపల్లిలో ఎన్నికల ప్రచారం

కామారెడ్డి ,ఫిబ్రవరి 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో ప్రచారం జోరుగా సాగుతోంది. 10వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నీలం కళావతి రమేష్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. డప్పు కళాకారులతో కలిసి వార్డులో డప్పు కళాకారులతో ఆదివారం వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఉదయం నుంచి కళాకారులతో ప్రభుత్వ పథకాలు, వార్డు అభ్యున్నతికి తయారు చేసిన ప్రత్యేక మ్యానిఫెస్టోను పాటల ద్వారా ఓటర్లకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ విధంగా అమలు చేస్తానని ప్రజలకు అర్థమయ్యే విధంగా కళాకారులతో పాటల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి కళావతి మాట్లాడుతూకాంగ్రెస్ అభ్యర్థిగా పదో వార్డులో కౌన్సిలర్గా మొదటిసారి పోటీ చేస్తున్నట్టు తెలిపారు.



**ఉన్నత విద్యనభ్యసించి రాజకీయాల్లోకి**

ఉన్నత విద్యనభ్యసించిన తాను రాజకీయ కుటుంబం నుంచి వచ్చానని కళావతి తెలిపారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ప్రజలు ఓటు వేయడం ద్వారా వార్డు అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ముఖ్యంగా పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించాలని ప్రజలు అడుగుతున్నారని, తనను గెలిపిస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు, ఇళ్లు కచ్చితంగా మంజూరు చేయిస్తానని తెలిపారు. సీసీ రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థను బాగు చేయిస్తానన్నారు. వీధి దీపాలు, విద్యుత్ స్తంభాలు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. ఇంటర్ పూర్తయిన విద్యార్థులకు ల్యాప్టాప్ అందజేస్త మనీ ప్రచారం నిర్వహించారు.

# అభివృద్ధి సాధ్యం బిజెపితోనే బోధన్‌లొ జోరు ప్రచారం. మేడపాటి ప్రకాష్ రెడ్డి



తెలంగాణ పత్రిక బోధన్ మండలం ఫిబ్రవరి. 8..

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని 16 వ వార్డులొ మిర్జాపురం అరవింద్ గెలిపించాలని బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో వార్డులో తిరుగుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లతో మాట్లాడుతూ బీజేపీ తోటే బోధన్‌లో అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన్ అభివృద్ధి చెందాలంటే బీజేపీ పార్టీ అభ్యర్థులు 16. 35 వార్డుల్లో ఉన్న అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు. అరవింద్16. 35. గంగామని. వీరిద్దరిని గెలిపించాలని వార్డులలో ప్రచారం చేస్తున్నారు బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి సీనియర్ నాయకులు ఇంద్రకరణ్ శ్రీధర్ బిజెపి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఒడితల ప్రణవ్ ఆత్మీయ భరోస

- మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ



కమలాపూర్ తెలంగాణా పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 8)

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఎల్కటి. సదానందం ఇటీవల గుండెపోటుతో మృతి మృతిచెందగా, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ “మౌటం. కుమారస్వామి ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మౌటం కుమారస్వామి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ఒడితల ప్రణవ్ మృతుల కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు ఎన్నికలతో సంబంధం లేకుండా ఎల్లవేళల సహయం చేస్తూ అండగ నిలబడుతున్నాడని అయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి మాట్ల.రమేష్,16 వ వార్డు సభ్యులు పుల్ల ఐలయ్య,14 వ వార్డు సభ్యులు జన్ను బిక్షపతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్ల శోభన్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రవాస భారతీయుల దినోత్సవం

- లెక్చరర్ ఉమాశేషారావు వైద్య




కామారెడ్డి, ఫిబ్రవరి 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారత దేశ చరిత్రలో జనవరి 9 కిప్రత్యేకస్థానంఉంది.మాతృ దేశం నుండి వీదేశాలలో స్థిర పడినవారు మాతృదేశాభివృద్ధికి తమసేవల ద్వారా, పెట్టు బడుల ద్వారా మాతృభూమి ప్రతిష్టను పెంచేందుకు కృషి చేస్తున్న వారిని గుర్తించి గౌర వించే ఉద్దేశ్యంతో ఈ దినో త్సవం నిర్వహిస్తారు.1956 జనవరి 9 మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా నుంచి తిరిగి వచ్చి న రోజు వల్ల చారిత్రక ప్రాధాన్యం ఏర్పడింది. గాంధీజీ అనుసరించిన అహింస, సత్యం, సత్యాగ్రహ పద్ధతులు అనుసరించి భారత గడ్డ పై అడుగిడిన సందర్భంగా ప్రవాస భారతీయ దినోత్సవంగా ఎంపిక చేసారు. వారి నైపుణ్యం, సాంకేతికత, వ్యాపారం ,పరిశ్రమలు,పరిశోధనరం గాల్లో సేవలు అందిస్తూ మాతృభూమి ఋణాన్ని తీర్చుకుంటున్నారు. భారతీయ సాంస్కృతిక సంప్రదాయాలను విస్తరిం పచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సందర్భంగా కార్యక్రమా లు, సమావేశాలు నిర్వహించి ప్రవాస భారతీయులు సమ స్యలు తెలుసుకొని పరిష్కర మార్గాల కోసం ప్రయత్నిస్తారు. వారి సేవలను గుర్తించి గౌరవ పురస్కారాలు, సన్మానించడం వేడుకల్లో భాగంగానిర్వ హిస్తారు.

## కాంగ్రెస్ పథకాలను చూసి ఓటేయండి



కామారెడ్డి ,ఫిబ్రవరి 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చూసి గెలిపించాలి కోరుతూ కామారెడ్డి లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల గౌడ్ కమారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రజిత తరపున ఆదివారం నాడు దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల్ గౌడ్. ఎన్నారై దివ్య తో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించారు. పథకాలను చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే ప్రభుత్వ సలహా దారుడు షబ్బీర్ అల్లి ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ఆయన వెంట దోమకొండ కాంగ్రెస్ నాయకుడు నేతుల సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు.

## రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న ప్రశాంత గౌడ్

- సకాలంలో ఓ నెగటివ్ ప్లేట్ లెట్స్ అందజేత

కామారెడ్డి, ఫిబ్రవరి 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా రెడ్డిపేట్ గ్రామానికి చెందిన ప్రశాంత్ గౌడ్ అత్యవసర పరిస్థితుల్లో ఉన్న మహిళ మనీష కు ఓ నెగటివ్ ప్లేట్ లెట్స్ ను అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారి కోసం సకాలంలో రక్తాన్ని అందజేస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తూ తొమ్మిదవ సారి రక్తదానం చేసిన ప్రశాంత్ గౌడ్ ను అభినందించడం జరిగింది. గతంలో గర్భిణీ స్త్రీల కోసం, డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని రక్తదానం ప్రాణదానంతో సమానమనీ ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు.

## 4వ వార్డు అభివృద్ధికై కృషి చేస్తా స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి గుగులోత్ నాగలక్ష్మి సద్దాం.



కోదాడ: ఫిబ్రవరి 08( తెలంగాణ పత్రిక)

కోదాడ మునిసిపల్ ఎన్నికల్లో 4వ వార్డు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆశీర్వదించి గెలిపించాలని స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి గుగులోత్ నాగలక్ష్మి సద్దాం అన్నారు. ఆదివారం గడపగడపకు విస్తృతస్థాయి ప్రచారాన్ని నిర్వహిదారు. ఓట్లను అభ్యర్థించారు ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి. అభివృద్ధి బాధ్యత నాది అని భరోసా ఇస్తున్నాని అన్నారు. మున్సిపల్ అధికారుల సహకారం తో వార్డు అభివృద్ధి పథంలో నడిపిస్తా అన్నారు.వార్డులోని ప్రధాన సమస్యలు తాగునీరు విద్యుత్ వార్డు పరిశుభ్రత డ్రైనేజ్ సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి పట్టణంలోని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు .స్థానిక నాయకులు కార్య కర్తలు ఓటింగ్ పూర్తి అయ్యే వరకు విశ్రమించకుండా పార్టీ గెలుపుకు సైనికుల పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్ మీరా, షేక్ షబ్బీర్, షేక్ సైదా హుస్సేన్, షేక్ పుల్లు ( బాబు), షేక్ మౌలాబి, షేక్ హుస్సేన్ బి, షేక్ రజియా బేగం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో పాటి రాజం జయంతి వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 8



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పాటీ రాజశీ 87వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ జెడ్పిటిసి సభ్యులు మల్లు గారి నర్సాగౌడ్ మాట్లాడుతూ పాటీ రాజశీ మాజీ విద్యా శాఖ మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల గుండెచప్పుడు ఆయన చేసిన సేవలను కొనియాడారు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గవర్నమెంట్ హాస్పిటల్ లింగన్నపేట గంభీరావుపేట లోగల బ్రిడ్జి తోపాటు వివిధ అభివృద్ధి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ప్రసన్న సాయి ప్రణీత ప్రేమ్ కుమార్ జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం వార్డ్ మెంబర్ రెడ్డి మల్ల రాజనర్సు కూర సురేష్ మల్యాల రాజ్వీర్ దోసల ఉపేంద్ర దోసల విజయ్ కుమార్ దోసల రామచంద్రం తోలేటి సుదర్శన్ దోసల ప్రేమ్ కుమార్ గొల్ల నిశాంత్ షెరిపల్లి భానుచందర్ శేరిపెల్లి బాలకిషన్ పాటీ నితిన్ కుమార్ మద్దెల బాలరాజు చంద్రయ్య పాటి కైలాసవ్వ షేర్ పెల్లి ఈరబాయ్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# నగర అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుంది

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్
- 13వ డివిజన్ లో కంజర్ల రేణుక విస్తృత ప్రచారం

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి9(తెలంగాణ పత్రిక)



కరీంనగర్ నగరపాలక సంస్థ 13 వ డివిజన్ లో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కంజర్ల రేణుక ఎన్నికల ప్రచారంలో భాగంగా గంగుల కమలాకర్ పాల్గొన్నారు. స్మార్ట్ సిటీ తీసుకువచ్చిన ఘనత బిఆర్ ఎస్ పార్టీ దేనిని అన్నారు. స్మార్ట్ సిటీ తీసుకువచ్చిన అని చెప్పుకునే బిజేపి ఎంపీ బండి సంజయ్. గతంలో బిజేపి ఉన్న డివిజన్ లలో ఎందుకు రోడ్లను వేసుకోలేదని ప్రశ్నించారు.రెండున్నర సంవత్సరాలలో రెండు రూపాయల బిల్ల కేంద్రం నుంచి తీసుకువచ్చిన జీవో చూపించినా ముల్లేమూట సర్దుకుని పోతా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సవాల్ విసిరారు.2016 లో బిఆర్ ఎస్ పార్టీ వొత్తిడి మేరకు స్మార్ట్ సిటీ తీసుకువచ్చినం. 2016 నుండి 2019 వరకు నగర రోడ్లన్నీ అభివృద్ధి చేశామని తెలిపారు. సంజయ్ ఎంపీ గా గెలవక ముందే నగరాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి చేశామని, రెండున్నర సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం నిధులతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణం కంప్లీట్ చేసిన ఘనత బిఆర్ ఎస్ పార్టీ దేనిని అన్నారు. నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఆర్వోఆర్ ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో డివిజన్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో జయమ్మ సంగారెడ్డిలో నిర్మలమ్మ

- కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్న తల్లీ కూతుళ్ళు
- 8 కోట్లతో ఒక్కో వార్డులో అభివృద్ధి, పేదలకు ఇంటి స్థలాల హామీతో ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్

సంగారెడ్డి ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి రెండు రోజుల్లో తెర పడనుండటంతో కాంగ్రెస్ పార్టీ ప్రచారం లో దూకుడు పెంచింది. సంగారెడ్డి లో శనివారం జరిగిన ప్రజలతో జగ్గారెడ్డి ముఖాముఖి సభ వియవంతం కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ పెరిగింది.ఆదివారం ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. సదాశివపేట లో జయా చైతన్య రెడ్డి, సంగారెడ్డి లో నిర్మలా జగ్గారెడ్డి ఇంటిటి ప్రచారం లో పాల్గొన్నారు. టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థుల తరపున పట్టణం లో ని 11,31,32,33,6 వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతీ వార్డులో 8 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేయడం తో పాటు వార్డులో ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇప్పిస్తామన్నారు. మీ మనస్సు మాట వినండి, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. మరో పక్క సదాశివపేట మున్సిపాలిటీలో జయా చైతన్య రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు.17,18,4,8 వార్డులతో పాటు పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయారెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట మీద నిలబడే వ్యక్తి జగ్గారెడ్డి అని, ఆయన మాట ఇస్తే చేసి తీరుతారని అన్నారు. సదాశివపేట లో సర్టిఫికెట్లు ఉన్న 5500 మందికి తో పాటు ఇల్లు లేని ప్రతీ పేదలకు ఇంటి స్థలాలు జగ్గారెడ్డి ఇచ్చి తీరుతారాన్నరు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతీ వార్డులో 8 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల అభ్యర్థులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దపులి అనవాళ్ళతో ఆందోళన ఆవుల పై దాడి చేసిన పులి

- వ్యవసాయ క్షేత్రాల్లో పులి అడుగులను నిర్ధారించిన అటవీ అధికారులు

నంగునూరు, ఫిబ్రవరి 8(తెలంగాణ పత్రిక):



పెద్దపులి సంచరిస్తోంది. సిద్దిపేట జిల్లాలోని నంగునూరు,కోహెడ, ధూల్మిట్ట, మద్దూర్, అక్కెన్నపేట మండలాల్లో పులి సంచరించిన ఆనవాళ్లను అటవీ శాఖ అధికారులు గుర్తించారు. దీంతో పెద్ద పులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి సిద్దిపేట జిల్లాలోకి ప్రవేశించిన పులి.. నంగునూరు, కోహెడ, దూల్మిట్ట, మద్దూరు, అక్కెన్నపేట మండలాల్లో సంచరిసున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. మద్దూరు మండలం లద్దునూరు, అమ్మాపూర్ గ్రామాల్లో లేగ దూడలపై దాడి చేసింది. ఆదివారం రాత్రి నంగునూరు మండలం ఘనపురంలో కరెడ్ల బాల్ రెడ్డి వ్యవసాయ పొలం వద్ద ఆవుదూడపై దాడి చేసి చంపి వేసింది.పొలాల్లో పులి అడుగులను గుర్తించిన రైతులు అధికారుల కు సమాచారం అందించారు. రాజగోపాలపేట ఎస్సై టి.వివేక్, హుస్నాబాద్ ఫారెస్ట్ రేంజ్ అధికారి(ఎఫ్ఆర్ఓ) సిద్ధార్థరెడ్డి ఘనపురం గ్రామాన్ని సందర్శించారు. పొలంలో అడుగులను పరిశీలించి పులి పాద ముద్రలను ధృవీకరించారు. లేగదూడను పులి కొరికిన ఆనవాళ్లను గుర్తించారు. ఆవుదూడ వీపు, మెడపై ఉన్న గాట్లు పులివేనని గుర్తించారు. సమీపం పొలాల్లో పులి అడుగులు గుర్తించి, వాటి ఆధారంగా కోహెడ మండలంలోని గ్రామాల్లోకి వెళ్ళిందని గుర్తించారు. కోహెడ మండలం బస్వాపూర్ పరిధిలోని ఆరెపల్లి తండాలో ఐదు ఆవులపై దాడి చేసి చంపి వేసింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అటవీశాఖ అధికారులు డ్రోన్ల సాయంతో పెద్దపులి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వ్యవసాయ క్షేత్రాల్లో పులి పరుగెత్తుతున్న వీడియోతో పాటు, ధూల్మిట్ట, మద్దూరు, మండలాల పరిధి లోని గ్రామాలలో రాత్రి పూట రహదారిపై నుంచి పులి వెళుతున్న వీడియోలు వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అయ్యాయి. పశువులను వేటాడిన ప్రాంతానికి పులి మళ్ళీ వచ్చే అవకాశం ఉందని, రైతులు పొలాల వద్దకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా బయటకు రావొద్దని సూచించారు. ముఖ్యంగా రైతులు పొద్దుపోయే వరకు వ్యవసాయ క్షేత్రాల్లో ఉండకుండా తొందరగా ఇళ్లకు చేరుకోవాలని రాజగోపాల పేట ఎస్సై వివేక్ కోరారు.



# నిజాయితీకి నిలువునా అన్యాయం

- క్రరీ శివ సుబ్బారావు దంపతుల కన్నీటి పర్యంతం
- స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించుకుంటామన్న వార్డు ప్రజలు
- సుబ్బారావు దంపతులను ఓదార్చిన వార్డు నాయకులు

కోదాడ : ఫిబ్రవరి 08(తెలంగాణ పత్రిక)



కాంగ్రెస్ పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడితే, కనీస గుర్తింపు లేకుండా వేరే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తికి టికెట్ ఇచ్చి తమను అవమానించారని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ క్రరీ శివ సుబ్బారావు దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆదివారం సిపిఐ సీనియర్ నాయకులు బద్దం భద్రారెడ్డితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ అరాచక పాలనలో అనేక ప్రలోభాలకు గురిచేసినా, ఎన్ని అవమానాలు ఎదురైనా కాంగ్రెస్ జెండాను వీడకుండా నిలబడిన తమకు, నేడు పార్టీ పెద్దలు వెన్నుపోటు పొడిచారని అన్నారు. ఏ సంబంధం లేని వ్యక్తికి గంటల వ్యవధిలో టికెట్ ఇచ్చి తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని వాపోయారు. అయితే, వార్డు ప్రజలు మాత్రం మేమున్నాం అంటూ భరోసా ఇచ్చారు. నిస్వార్థంగా సేవ చేసిన శివ సుబ్బారావును స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించుకుంటామని ఏకగ్రీవంగా తీర్మానించి మానవత్వాన్ని చాటుకున్నారు.కార్యకర్తల మనోభావాలను గౌరవించని పాలకులకు ఓటుతో బుద్ధి చెబుతామని, శివ సుబ్బారావును భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు ప్రతిజ్ఞ చేశారు. కన్నీటి పర్యాంతం అవుతున్న శివ సుబ్బారావు దంపతులను వార్డు ప్రజలు ఓదార్చారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు బద్దం భద్రారెడ్డి, గరినే కోటేశ్వరరావు, దానాల వెంకయ్య, కంబాల రంగ, శ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డి, అఖిలేష్ రెడ్డి, బండారు భాస్కర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు

**- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపిఎస్**

**సూర్యాపేట జిల్లా : ఫిబ్రవరి 08(తెలంగాణ పత్రిక)**

ఈనెల 11వ తేదీన సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, తిరుమలగిరి, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలకు జరగనున్న రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకుందని ఎన్నికలను ఇతర శాఖల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తాం అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన పోలీసు నిఘా ఉన్నది అన్నారు, ప్రలోభాల ను నిర్మూలించి ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తున్నాము అన్నారు. దీనికోసం ప్రత్యేక నిఘా బృందాలు పని చేస్తున్నాయని తెలిపినారు. అదనపు ఎస్పీలు, డిస్పీల ఆధ్వర్యంలో ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది అప్రమత్తంగా పని చేస్తున్నారు అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని కోరారు. ఐదు మున్సిపాలిటీ కేంద్రాలలో 1250 మంది పోలీస్ సిబ్బందితో రక్షణ బందోబస్తు నిర్వహణకు ప్రణాళిక చేయడం జరిగింది అన్నారు. ఐదు మున్సిపాలిటీ కేంద్రాలలో 141 వార్డులకు గానూ 372 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరుగుతుండగా 115 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగింది అన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా మున్సిపాలిటీ కేంద్రాలలో సమస్యాత్మక ప్రాంతాలలో పోలీసు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధికి అదనపు ఎస్పీ, డి.ఎస్.పి స్థాయి అధికారి స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారిగా ఉంటారు, అలాగే ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ విధులు నిర్వర్తిస్తుంది అన్నారు.

**కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, ఎలక్షన్ సెల్ ద్వారా నిరంత పర్యవేక్షణ.**

ఐదు మున్సిపాలిటీ కేంద్రాలలో జరగనున్న ఎన్నికలను జిల్లా ఎలక్షన్ సెల్ ద్వారా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం జరుగుతుంది బందోబస్తు నిర్వహణ మొదలుకుని ఎన్నికల సామాగ్రికి భద్రత కల్పించే వరకు ప్రతి అంశాన్ని ప్రణాళికబద్ధంగా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సీసీ కెమెరాలను జిల్లా పోలీస్ కార్యాలయం నందు గల సెంట్రల్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ఎన్నికల ప్రక్రియ పూర్తి సిసి కెమెరాల నిఘాలో ఉన్నది.

**ప్రచార సమయం ముగిశాక ప్రచారం చేయొద్దు.**

9వ తేది సోమవారం సా.5 గంటలకు ఎన్నికల ప్రచార సమయం ముగిస్తుంది ఎన్నికల ప్రచార సమయం ముగిశాక అభ్యర్థులు ఎవరు కూడా ప్రచారం నిర్వహించకూడదని కోరారు, నిబంధనలు ఉల్లంఘించి ప్రచారం నిర్వహిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కేసులు నమోదైతే అభ్యర్థిత్వం కోల్పోతారని తెలిపారు. సోమవారం సా.5 గంటల తర్వాత నుండి ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు సైలెన్స్ డే గా పరిగణించడం జరుగుతుందని ఈ సమయంలో ఓటర్లు గాని వారు స్థానికేతరులు కాలనీలు వార్డులో సంచరించరాదని ఉండకూడదని హెచ్చరించారు. ఓటర్ల మనసు గెలిచి ఎన్నికల బరిలో గెలవాలి అన్నారు అంతేకానీ ఉచితాలు, బహుమతులు, డబ్బు మద్యం లాంటి వాడితో ఓటర్లను ప్రలోభాలకు గురిచెయొద్దు అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.



**స్వాధీనం.. బైండోవర్.**

అసలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిని గుర్తించి 311 కేసుల్లో 450 మందిని ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగిందని, గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో 1488 మందిని బైండోవర్ చేశాము ఇవి కొనసాగుతాయి అని తెలిపారు. ఎవరు కూడా బైండోవర్ నిబంధన ఉల్లంగించారాదు, బైండోవర్ అంటే సత్ప్రవర్తన కోసం ఇచ్చే హామీ పత్రమని తెలిపారు నిబంధనలు ఉల్లంఘిస్తే అలాంటి వారిని హామీ పూచికత్తు నగదును రూ.5 లక్షల వరకు జరిమనగా వేయడం జరుగుతుందని అని హెచ్చరించారు. లైసెన్స్ కలిగిన 71 ఆయుధాలను తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. 47 కేసుల్లో రూ.2.80 లక్షల విలువైన 496 లీటర్ల మద్యం సీజ్ చేశాం అన్నారు.

**ఎన్నికల సామాగ్రికి రక్షణ.**

ఎన్నికల సంఘం సూచించిన నియమ నిబంధన ప్రకారం ఐదు మున్సిపాలిటీ పరిధిలోని ఎన్నికల సామాగ్రికి పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని ఆయుధ పోలీసుల పహారాలో స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేసి రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే ఎన్నికల సామాగ్రి తరలింపులో ఎన్నికల నిర్వహణ అధికారులతో పాటు రూట్ మొబైల్ సిబ్బంది భద్రతగా ఉంటారని తెలిపారు.

**పోలీసు బందోబస్తు**

ఐదు మున్సిపాలిటీ కేంద్రాల్లో 1250 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరుగుతుంది. అదనపు ఎస్పీలు - 2.డీఎస్పీ లు - 4.ఇన్స్పెక్టర్ లు - 12.సబ్ ఇన్స్పెక్టర్ లు - 50. ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ - 265 కానిస్టేబుల్స్ - 760.హోంగార్డు - 152.మహిళా సిబ్బంది - 90 స్పెషల్ పార్టీ టీమ్స్, బాంబ్ స్క్వాడ్ టీమ్స్.స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ - 5. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ - 5.-ప్రతి మున్సిపాలిటీకి 3 ఫ్లయింగ్ స్క్వాడ్ చొప్పున 15 ఫ్లైయింగ్ స్క్వాడ్ విధులను నిర్వర్తించడం జరుగుతుంది. -ప్రతి మున్సిపాలిటీకి 2 చొప్పున స్టాటస్టికల్ సర్వే లైన్స్ టీమ్స్ ఉంటాయి.- ప్రతి మున్సిపాలిటీకి ఒక మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీం ఉంటుంది.

# జ్యోతిర్ముడితో శ్రీశైలం బయలుదేరిన శివ స్వాములు

**- శివానామస్మరణతోనే ముక్తి లభిస్తుంది...**

**- శ్రీ శైల భ్రమరాంబ సామెత మల్లికార్జున స్వామి కృప తో స్వాములను చల్లంగా చూడాలి...**

**- పిల్లోడి రాచన్న గురు స్వామి ఆధ్వర్యంలో 4గంటలకు నుండి పరమేశ్వరునికి రుద్రభిషేకం**

**- మూడు రోజులుగా ఉపవాస దీక్ష చేసి జ్యోతిర్ముడి కట్టిన పిల్లోడు రాచన్న గురుస్వామి**

**సదాశివపేట, ఫిబ్రవరి 8, (తెలంగాణ పత్రిక)**



శ్రీశైల భ్రమరాంబ సామెత మల్లికార్జున స్వామి కృపతో శివమాల ధార స్వాములను చూడాలని ఆయురారోగ్యాలు ఇవ్వాలని అష్టైశ్వర్యాలు ఇవ్వాలని రాచన్న గురుస్వామి అన్నారు. ఆదివారం నాడు స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం స్వాములు ఆలయంలో శివలింగానికి అభిషేకం బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో రాచన్న గురుస్వామి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులతో కలిసి జ్యోతిర్ముళ్లను కట్టుకొని ఓం నమశ్శివాయ ఓం నమశ్శివాయ నినాదలతో స్థానిక దుర్గమ్మ మందిరంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీశైలం క్షేత్రానికి బయలుదేరారు. ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ గత నలభై రోజులుగా శివ మాల ధారణ వేసుకొని నిష్ఠతో పూజలు నిర్వహించి శ్రీశైలం క్షేత్రంలోని శ్రీశైల భ్రమరాంబ సామెత మల్లికార్జున స్వామి వారికి జ్యోతిర్ముడిలను సమర్పించి మొక్కులు తీర్చుకోవడం జరుగుతుందని కొలిచిన వారికి కొండంత అండ శివుడని ప్రతి ఒక్క స్వామి నిత్యము శివనామ స్మరణ చేసుకోవాలన్నారు భక్తి లోనే భుక్తి విముక్తి దొరుకుతుందని. శివనామ స్మరణ ద్వారా మనశ్శాంతి లభిస్తుంది అన్నారు. అదేవిధంగా శ్రీశైల యాత్ర వెళ్లిన వారిలో. శ్రీ సంగమేశ్వర మందిరం నుండి మల్లేశం గురుస్వామి. మధునాల గురుస్వామి పోల వెంకటేశం గురుస్వామి.బాలరాజ్ గురుస్వామి. గంగారం గురు స్వామి. రాజశేఖర్ గురుస్వామి రమేష్ గురుస్వామి. లోకేష్ గురుస్వామి. నర్సింలు గురుస్వామి. మోహన్ స్వామి. సురేష్ గురు స్వామి. శ్రీనివాస్ గురు స్వామి.శ్రీరామ్ శ్రీనివాస్ గురు స్వామి.. పి.విఘ్నేశ్వర స్వామి . వీరేందర్ స్వామి. పాండు గురుస్వామి. జి వెంకటేశం స్వామి. అడి వయ్య స్వామి. రామ్ రెడ్డి పటేల్ స్వామి. తదితర కన్య స్వాములు 46 మంది జ్యోతిర్ముడి నీ కట్టుకొని శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జును నికి సమర్పించుకోవడం జరుగుతది అన్నారు.

# 16వ వార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా

**- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి పసుల లలిత వెంకట్ రెడ్డి.**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) ఫిబ్రవరి 08**

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి పసుల లలిత వెంకట్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటి ప్రచారాన్ని చేస్తూ తమ కేటాయించిన చెయ్యి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని లలిత వెంకటరెడ్డి కాలనీవాసులను కోరారు. ప్రజలకు సేవ చేయడమే మా కుటుంబ లక్ష్యం అంటూ తన కుమారుడు పసుల రమాకాంత్ రెడ్డి ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా సేవలు అందిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓటు వేయాల్సిందిగా ఓట్లను కోరారు తను గెలిచిన వెంటనే అండర్ డ్రైనేజీ, సిసి రోడ్లు ఏర్పాటు చేయడమే తన లక్ష్యమని లలిత వెంకట రెడ్డి అన్నారు,కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆడబిడ్డగా వస్తున్న ఆశీర్వదించండి..

**- 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి..**



**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) ఫిబ్రవరి 08**

కల్వకుర్తి మున్సిపాలిటీ 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని ఉన్నారు, ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,వార్డు ఇన్చార్జి, కల్వకుర్తి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భారతి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని, మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని 15 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కు మద్దతుగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డులకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కె.హైమావతి**



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 08 (తెలంగాణ పత్రిక):**

2026-28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఓరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఈనెల 9వ తేదీ నుండి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కొడవటంచలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి!



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 తెలంగాణ పత్రిక:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో రూ.12.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునర్ ప్రతిష్టాపన పనులు, అలాగే రూ.74.15 కోట్లతో అతిథి గృహాలు, అంతర్గత రహదారుల నిర్మాణం తదితర అభివృద్ధి పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభోత్సవం చేసి ఆలయ ప్రాంగణంలో రావి మొక్క నాటారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేవాలయాల పునరుద్ధరణతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఆర్థిక ప్రగతి, పర్యాటక అవకాశాలు పెరుగుతాయన్నారు. కొడవటంచ గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆలయ పునర్ ప్రతిష్టాపనచ అనంతరం భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, అతిథి గృహాలు, అంతర్గత రహదారుల నిర్మాణం ద్వారా గ్రామ అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆయన వెంట రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, దేవాదాయశాఖ కమిషనర్ హరీష్, ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మా అనాధ వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ మా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్స గౌడ్ నేతృత్వంలో అశ్విని హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ సత్యనారాయణ కుమారుడు డాక్టర్ అభినయ్ గోవర్ధన్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు ఉచిత మందులు పంపిణీ తో పాటు కింటల్ బియ్యం. అలాగే వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు మారుమూల ప్రాంతంలో ప్రజలకు అశ్విని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సత్యనారాయణ స్వామి తోపాటు వారి కుమారుడు అభినయ్ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ పెద్ద వైద్యానికి పట్టణాలకు వెళ్లకుండా పల్లె ప్రాంత ప్రజలకే సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. వారు ప్రతి ఏటా నెలకు వృద్ధులకు 5000 అందిస్తూ వైద్య పరీక్షలతో పాటు మందులు ఉచితంగా సేవలు అందిస్తున్న సత్యనారాయణ అభినయ్ గార్లు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ఈ ప్రాంతానికి అనేక సేవలు అందించాలని వృద్ధులు కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అభినయ్ గోవర్ధనం సింధు. వైద్య సిబ్బంది హరీష్ నవనీత్ బాబు సాగర్ సతీష్ శ్యామల వృద్ధాశ్రమ నిర్వాహకులు మాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సాగౌడ్. వృద్ధులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు సభ మరియు భారీ ర్యాలీ ఆహ్వానం



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల అఖండ విజయాన్ని కాంక్షిస్తూ, మన ప్రియతమ నాయకుడు, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి (శీనన్న) సోమవారం (రేపు) మధ్యాహ్నం01:00 గంటలకు వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన భారీ కార్నర్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డు నుండి ప్రారంభమయ్యే భారీ విజయ సంకల్ప ర్యాలీ వార్త ఆఫీసు, పెద్ద తండా, ఆర్టీసీ కాలనీ మరియు నాయుడుపేట మీదుగా నాయుడుపేట సర్కిల్ వరకు జరుగుతుంది. ఈ ర్యాలీ లోనూ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొంటారు. కావున ఏదులాపురం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు మరియు శీనన్న అభిమానులు వేలాదిగా తరలివచ్చి, ఈ రోడ్ షోను జయప్రదం చేసి మన అభ్యర్థులను ఆశీర్వదించవలసిందిగా సాదరంగా ఆహ్వానిస్తున్నాం.ఇట్లు తుంబూరు దయాకర్ రెడ్డి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి.

## పోచమ్మ తల్లికి బోనాలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 8



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో దోసల గూడెం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ముత్యాల పోచమ్మకు ముస్తఫా నగర్ గ్రామంలో నల్ల పోచమ్మ తల్లికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యం కళ్ళు సాక సమర్పించే మొక్కులు చెల్లించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రికి వారం రోజులు ముందుగా ఇల్లును శుద్ధి చేసుకుని మాలల కుల దైవమైన పోచమ్మ తల్లికి ప్రతిఏటా చలి బోనాలు సమర్పిస్తాం ఆ తల్లి కృపా కటాక్షాలతో పాడిపంటలు పిల్లాపాపలతో అందరిని చల్లగా చూడాలని మొక్కులు మొక్కుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పూర్తి

- ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించిన కలెక్టర్
- పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పరిశీలన

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 08 ఫిబ్రవరి



ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం సందర్శించారు.ఎంత మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించు కున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ లో ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఆదివారం సాయంత్రం నాటితో ముగియగా, కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్యన కౌంటింగ్ హాల్ కు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాగా, ఎన్నికల విధుల్లో నియమించబడినపోలీసు సిబ్బంది చివరి రోజైన ఆదివారం నాడు పెద్ద సంఖ్యలో ఫెసిలిటేషన్ సెంటర్ కు తరలివచ్చి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసినట్లు వివరించారు.కలెక్టర్ వెంట నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్, సీపీఎం

- మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను బంపర్ మెజారిటీతో గెలిపించాలి
- 15,17, 35 వార్డుల్లో ప్రచారంలో పాల్గొన్న జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 8:(తెలంగాణ పత్రిక):-



మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో బీఆర్ఎస్, సీపీఐఎం పార్టీల మధ్య పొత్తులో భాగంగా పురపోరులో బీఆర్ఎస్, సీపీఐ(ఎం) పార్టీలు దూసుకెళ్తున్నాయి. మిత్రపక్షాల పార్టీ నేతలు తమ వార్డు కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నాయి. దీనిలో భాగంగా ఆదివారం మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, జూలకంటి రంగారెడ్డి వారి ప్రచారాస్త్రాలను సిద్ధం చేసుకున్నారు. 15, 17, 35 వార్డుల్లో కౌన్సిలర్ అభ్యర్థుల కు మద్దతుగా గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడారు.11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందన్నారు. మిర్యాలగూడ పురపీఠంపై గులాబీ జెండా ఎగుర వేస్తం. రానున్నది బీఆర్ఎస్ సర్కార్ రేవంత్ ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉన్నది. ఆయన్ను గద్దె దింపే సమయం వచ్చింది. వార్డు ప్రజలు కాంగ్రెస్ కల్లబొల్లి మాటలకు తలొగ్గకుండా బీఆర్ఎస్, మిత్ర పక్షాల అభ్యర్థులను బంపర్ మెజారిటీ తో గెలిపించుకోవాలని కోరారు. వార్డుల అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమవుతుందని అన్నారు.

## బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలి

- మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 08 ఫిబ్రవరి



మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో .అదివారము నాడు ఉదయం 9:00 గంటల నుండి మెదక్ పట్టణంలో17,18 వార్డుల్లో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.17వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బట్టి లలిత కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి బట్టి లలిత ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు అదేవిదంగ 18 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి టెకు శంకర్ కు మద్దతుగా గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం





- అభ్యర్థులను గెలిపించండి.. పట్టణాన్ని అభివృద్ధి చేస్తా
- హస్తం గుర్తుకే ఓటు..అభివృద్ధి నా బాధ్యత
- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి 8 ( తెలంగాణ పత్రిక)

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వం ఉధృతమైంది, ఇందులో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు వార్డు వార్డునా సుడిగాలి పర్యటన చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ పర్యటనలో ఆయన 3వ వార్డు అభ్యర్థి మొలుగూరి కమల్, 5వ వార్డు గుజ్జుల కుమార్, 10వ వార్డు అక్కపల్లి సుజాత-క్రాంతి కుమార్, 11వ వార్డు పూదరి అనూష-మహేందర్, 19వ వార్డు నల్లాల పద్మ, 20వ వార్డు బండి రమ్యకృష్ణ, 22వ వార్డు ఉప్పు స్వరూప-రాజు, 25వ వార్డు బూత్కూరి జానవి, 26వ వార్డు సుధమల్ల అమ్రేష్, 30వ వార్డు సాజిదా భానులతో పాటు ఇతర అభ్యర్థుల తరపున ఇంటింటికీ తిరుగుతూ,గడప గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యతను ఓటర్లు తీసుకుంటే, పట్టణాన్ని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను భుజాన వేసుకుంటానని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రూ.10 ఆరోగ్యశ్రీ ,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం,బస్సు డిపో, బైపాస్ రోడ్డు సన్న బియ్యం వంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో పెద్దపల్లి నియోజకవర్గానికి అత్యధిక నిధులు కేటాయింపు చేసుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ,ఇప్పుడు ఎన్నికల కోసం వచ్చే విపక్షాల మాయమాటలను నమ్మవద్దని,ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి పట్టణ వికాసానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ భారీ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా నినాదాలు చేస్తూ ప్రచార వాతావరణాన్ని హోరెత్తించారు.

# విద్యార్థులు ప్రతిభ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

**- యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ కుర్ర సైదా నాయక్**

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 8:(తెలంగాణ పత్రిక):-

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను మిర్యాలగూడ పట్టణంలో బక్కలవాడ హైస్కూల్ కేంద్రంలో విడుదల చేయడం జరిగింది. అనంతరం యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మొదటిసారిగా కామన్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు మరియు మొదటిసారి పరీక్షలకు హాజరై విద్యార్థులలో ఆందోళన భయం లాంటివి ఉండకుండా విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయడం కోసం ఈ ప్రతిభా పరీక్షలు ఉపయోగపడుతుంది అన్నారు. విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులతో పాస్ అయి ఉన్నత స్థానాలకు ఎదగాలని భారత విద్యార్థి పేడరేషన్ ఎస్ఎఫ్ఐ కోరుకుంటున్నారు. ప్రభుత్వ ప్రవేట్ కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో చదువుకునే పేద మధ్య తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదివితే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు శ్రమ మీ ఆయుధం అయితే విజయం మీ బానిస అవుతుందని సంగతి గుర్తుంచుకోవాలని అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఎప్పుడు బంద్ లు ఆందోళనలు కార్యక్రమాలు కాకుండా విద్యార్థులకు




మోడల్ టాలెంట్ టెస్ట్, మోడల్ ఎంసెట్, మరియు విద్యార్థులకు క్రీడా పోటీ లాంటి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రవి అస్తమిచని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్, చేగువేరా ఆశయాలతో స్వాతంత్ర ప్రజాస్వామ్య, సోషలిజం లక్ష్యాలతో దేశభక్తి గల విద్యార్థి సంఘంగా వుంటుందని అన్నారు. మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ దృఢ సంకల్పంతో పనిచేస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ లో విద్యార్థులు చేరి అందరికీ విద్యా వైద్యం అందింతవరకు భారత విద్యార్థి పరిరక్షణ సమస్యల పోరాటాలు నిర్వహిస్తుందని ఈ పోరాటంలో విద్యార్థులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్, యుటిఎఫ్ మండల బాధ్యులు శ్రీనివాసరావు, సాజిద్ అలీ, హరి, రాము, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు బన్నీ, వెంకటేష్, రవి, తరుణ్, కళ్యాణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వన దుర్గమ్మ దీవించమ్మ

**- వన దుర్గమ్మకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు**
**- మంజీరా లో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు**
**- వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల వన దుర్గమ్మ క్షేత్రం**

పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 08:(తెలంగాణ పత్రిక)

ఎటు చూసినా జనమే జనం అందరిలో భక్తి భావం ఆధ్యాత్మిక వాతావరణం దేశంలోనే రెండవ వన దుర్గామాత ఆలయంగా జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ మాత క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రమైంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వనదుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు.చెక్ డ్యామ్ అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న ఏడుపాయల్లో ఒక్కటైనా నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి



బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు.పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల మధ్య బోనాలు, ఓడిబియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వన దుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. వన దుర్గమ్మ దీవించవమ్మా అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

# 16వ వార్డు ప్రచారంలో స్పీడ్ పెంచిన బిఆర్ఎస్

**- ఒక్కసారి ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా.**
**- 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి షేక్ కరిముల్లా బాబా**

కోదాడ ; ఫిబ్రవరి 08(తెలంగాణ పత్రిక)

16 వార్డు అభ్యర్థివార్డు అభివృద్ధికి ముందుంటా పిలిస్తే పలికే మీ మనిషిగా నన్ను ఆశీర్వదించి కోదాడ మున్సిపాలిటీ 16 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థిగా మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరని అభ్యర్థిస్తున్నాను. సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి మాట్లాడుతూ. వార్డు ప్రజల సేవకై కృషి చేస్తానని ప్రతి ఇంటి గడపగడప ఎన్నికల ప్రచారంలో ప్రతి 6, నెలలకు ఒకసారి వార్డులో ఉచితముగా హెల్త్ క్యాంపు, వార్డులో డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన కొత్త కాలువ ఏర్పాటు, రోడ్డు మరువత్తులు మరియు సిసి రోడ్ల నిర్మాణం, పాత వీధి దీపాల మరువత్తులు కొత్త వీధి దీపాల ఏర్పాటు, 16,వ వార్డులో ఉన్న ప్రతి ఆడబిడ్డలందరికీ పెళ్లి కానుకగా కరిముల్లా బాబా 5116-/రూపాయల పెళ్లి కానుక, ఎల్లప్పుడు వార్డు ప్రజలందరికీ అందుబాటులో మీ తమ్ముడిగా బిడ్డగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని. ఈ ఒక్కసారి ఆశీర్వదించి మన వార్డు అభివృద్ధికై మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి



గెలిపించాలని కౌన్సిలర్ అభ్యర్థి షేక్ కరీముల్లా బాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యకర్తలు నాయకులు పెద్దలు తదితరులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# పవిత్రోత్సవమూల సందర్భంగా పూజలు నిర్వహించిన ఆలయ మాజీ చైర్మన్ విరాట్ రవీందర్ రెడ్డి స్వర్ణలత





పరకాల గీసుకొండ ఫిబ్రవరి 8 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ కొమ్మల లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆదివారం రోజు పూజలు నిర్వహించిన ఆలయ మాజీ చైర్మన్ విరాటి రవీందర్ రెడ్డి స్వర్ణలత, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రోత్సవములు పంచమి 6,2 2026 శుక్రవారం మొదలుకొని బా,, సప్తమి 8 2 2026 ఆదివారం వరకు అత్యంత వైభవంగా నిర్వహించ బడును. 6 2 2026 ఉదయం శుక్రవారం పంచకల స్వప్నము అభిషేకము ఆరగింపు తీర్థ ప్రసాద గోష్ఠ సాయంత్రం సేవ పూజ పుణ్యవహనము అంకుర్పణ పవిత్ర ఆరగింపు తీర్థ ప్రసాద గోష్టి ఉదయం పవిత్ర ఆదివాస హోమము శనివారం పవిత్ర అవరోహణ ఆరోగ్యం తీర్థ ప్రసాద గోష్టి సాయంత్రం నిత్య హోమము ఆరోగ్యం తీర్థ ప్రసాద గోష్ఠ 8 2 2026 ఆదివారం ఉదయం నిత్య హోమము పూర్ణహుతి పవిత్ర ఆర్ఎస్ విహారము శతకాల సతీష్కము 1 0 8 ఆగింపు తీర్థప్రసాద ఘోష్ట పండిత సన్మానము కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో చక్రవర్తుల శ్రీనివాసచార్యులు అర్చకులు వ్యవస్థాపక ధర్మకర్త చైర్మన్.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- 43వ డివిజన్ మహమ్మద్ గఫర్**




కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి8(తెలంగాణ పత్రిక)

43వ డివిజన్ గఫర్ అందరికీ నమస్కారాలు అందరికీ పేరుపేరునా తెలుపుతూ పెడుతు మా సింబల్ ఫ్రూట్ బుట్టి కి ఓటు వేసి గెలిపించాలి అని కోరారు. దీనిలో కుల మత భేదాలు ఏం లేకుండా అన్ని కులవర్గాలు నాకోసం పనిచేసుకోండి నేను అందరికీ మళ్ళీ ఒకసారి నమస్కారం పెడుతున్నానండి నా పెద్దలకు ఎవరెవరు ఉన్నారో నా వాడల ఎన్ని కులాలు ఉన్నాయి నా ముస్లిం సిక్స్ క్రిస్టియన్స్ హిందూ అందరు నాకు సపోర్ట్ గా ఉన్నారని,ఈ టైం ఇది ఒకటి రెవల్యూషన్ వచ్చింది మా డివిజన్ల ఈ రెవల్యూషన్ ఆగదు ప్రతి ఒక్కరికి మేము సహాయం చేస్తున్నాము నేను ఒక్కడినే కాదు నా గోదాం గడ్డ యూత్ నాతో పాటు ఉన్నది నేను మీకు ఈరోజు ప్రామిస్ చేస్తున్నానండి గెలిచిన తర్వాత ఫస్ట్ ఫేస్ లా డెవలప్మెంట్ స్టార్ట్ అయితే దాని గురించి మా వాడ కమిటీ నేను రెడీ చేసుకున్నామండి కమిటీ మెంబర్స్ తోని మేము డెవలప్మెంట్ స్టార్ట్ ఉండమంది ఒక్క ఎలక్షన్ ఏ మిగిలి ఉన్నది గెలుపు ఖాయం అయింది మాది మీ అందరితో నీ పేరు పేరునా నమస్కరించుకుంటా నేను ముగిస్తున్నానండి నాకు ఈ అవకాశం ఇస్తున్నారు. మీ జీవితంలో ఎప్పుడూ కూడా నా తరఫున చిన్న బాధ కూడా ఈ ఉన్న ట్రాన్స్ఫర్ ఇయర్స్ లోపట మీకు చిన్న బాధ రాకుండా నేను చూసుకుంటానని ఒక్కసారి నమ్మి నాకు అవకాశం ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలి అని అన్నారు.

## కాలంగి కనకరాజు సతీమణి కృప మృతి చెందడం బాధాకరం

**- నివాళులు అర్పించిన మాల మహానాడు జిల్లా నాయకులు**



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రయ్య తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకబ్ ప్రతాప్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తెలంగాణ దాసరి శ్రీను,కొర్లపాటి చిరంజీవి, కరాటే వేణు, తదితరులు తదితరులు పాల్గొని కాలంగి కనకరాజు ను ఓదార్చి వారి సతీమణి పార్థివదేహానికి నివాళులు అర్పించారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా...

**- 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామావత్ లాలు నాయక్..**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి )ఫిబ్రవరి 08

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లాలు నాయక్ ప్రచారాన్ని నిర్వహించారు. రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓటు వేయాల్సిందిగా ఓటర్లను విజ్ఞప్తి చేశారు. 3వ వార్డులో గడపగడపకు వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు, అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని లాలు నాయక్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ముఖ్యంగా స్త్రీలకు ఫ్రీ బస్సు, ఇంటింటికి ఉచిత విద్యుత్, సన్న బియ్యం లాంటి పథకాలు అమలు కావడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరపున ఉన్నారని అన్నారు,చెయ్యి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

తెలంగాణ పత్రిక



# వ్యూహకర్త.. విశ్వసనీయతకు నిలువెత్తు సాక్ష్యం

- "దయన్నకు చెబితే మంత్రికి చేరినట్టే.. పని జరిగినట్టే"
- ఈనెల 10న పొంగులేటి 'మహాబలం' తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

సమస్య ఏదైనా.. దయన్నే పరిష్కార వేదిక.ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ పటంలో ఆయనొక అజేయ శక్తి. ప్రతి పల్లెకూ ఆయన పేరు ఒక భరోసా. వ్యూహం ఆయన ఇంటి పేరు.. నమ్మకం ఆయన నైజం. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి కవచంలా, ఆయన రాజకీయ సామ్రాజ్యానికి అపర చాణక్యుడిలా నిలుస్తున్న తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం ఈ నెల 10వ తేదీ సందర్భంగా ప్రత్యేక కథనం. నమ్మకానికి మారుపేరు.. పొంగులేటి వెన్నంటే. బంధుత్వంలో మేనల్లుడే అయినా, బాధ్యతలో పొంగులేటి శ్రీనివాస రెడ్డికి నిలువెత్తు అండగా నిలిచారు దయాకర్ రెడ్డి. 2013లో పొంగులేటి రాజకీయ ప్రస్థానం మొదలైన నాటి నుండి కష్టకాలంలో నీడలా, విజయాల్లో తోడుగా ఉంటూ ఒక అచంచలమైన శక్తిగా ఎదిగారు. 2019లో పొంగులేటికి ఎంపీ టికెట్ దక్కకపోయినా, ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో ఆయన ప్రాభవం తగ్గకుండా క్షేత్రస్థాయిలో కేడర్ ను సమన్వయం చేయడంలో దయాకర్ రెడ్డి చూపిన చొరవ అసాధారణం. ఏ పార్టీలో ఉన్నా పొంగులేటి మాటే శిరోధార్యంగా భావించే దయాకర్ రెడ్డి, నేడు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి గా ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో అత్యంత కీలక వ్యక్తిగా చక్రం తిప్పుతున్నారు.

**ఆత్మీయ సమరం.. విజయానికి వారధి.**

గత ప్రభుత్వ హయాంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్వహించిన 'ఆత్మీయ సమ్మేళనాలు' ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ చరిత్రను మలుపు తిప్పాయి. పొంగులేటి పిలుపునిచ్చిన ఈ సమ్మేళనాలను విజయవంతం చేయడంలో దయాకర్ రెడ్డి పాత్ర అమోఘం. ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో ఏ చిన్న పల్లెను అడిగినా అక్కడి రాజకీయ సమీకరణాలు ఆయనకు అరచేతిలో వెన్న పూసలా సుస్పష్టం. ఏ మండలంలో ఎవరికి ఎంత పట్టుంది, ఎవరిని ఎప్పుడు చేరదీయాలి అనే విషయాల్లో ఆయన వేసిన పక్కా ప్లానింగ్ వల్లే ఆ సమ్మేళనాలు



ప్రభంజనాన్ని సృష్టించాయి. అధికారుల అడ్డంకులు,రాజకీయ ఒత్తిళ్లను చాకచక్యంగా దాటుకుంటూ ఊరూరా పొంగులేటి వర్గాన్ని ఏకం చేయడంలో దయన్న చూపిన కార్యదక్షత అద్వితీయం.

**సమస్య ఏదైనా.. దయన్నే పరిష్కార వేదిక.**

సామాన్య కార్యకర్త నుంచి ప్రజల వరకు ఎవరికి ఏ కష్టం వచ్చినా గుర్తొచ్చే మొదటి పేరు దయాకర్ రెడ్డి. మంత్రి పొంగులేటి దృష్టికి ఏ విషయాన్ని తీసుకెళ్లాలన్నా ఆయనే ఒక బలమైన వారధి. సమస్య చిన్నదైనా, పెద్దదైనా ఓపికగా విని, దాన్ని మంత్రి దగ్గరకు చేర్చి పరిష్కారం అయ్యే వరకు వెన్నంటే ఉండి భరోసా కల్పించడం ఆయన ప్రత్యేకత. "దయన్నకు చెబితే మంత్రికి చేరినట్టే.. పని జరిగినట్టే" అనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించారు. పాలేరు పట్టాభిషేకంలో కీలక పాత్ర పోషించిన ఆయన, నేడు అధికారానికి, సామాన్యుడికి మధ్య ఒక గట్టి వంతెనలా నిలుస్తున్నారు. అందుకే ఈ నెల 10న దయాకర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు, పొంగులేటి అభిమానులు పండుగలా వేడుకలను నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

– మూడవ వార్డు బిజెపి అభ్యర్థి విస్లావత్ రాజేందర్



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) ఫిబ్రవరి 8

కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 3వ వార్డు బీజేపీ పార్టీ అభ్యర్థి విస్లావత్ రాజేందర్ ప్రచారాన్ని నిర్వహించారు. రాజేందర్ కు మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో స్థానిక బీజేపీ నాయకులతో కలిసి కమలం పువ్వు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను కోరడం జరిగింది. గిరిజన బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మూడో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని రాజేందర్ అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమారం జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



భీమారం, తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 8:

భీమారం జిల్లా పరిషత్ పాఠశాల 2011-12 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం భీమారం స్కూల్‌లో 'గేట్ టూ గేదర్' పార్టీ ఏర్పాటు చేసుకున్నారు దాదాపు 80 మంది విద్యార్థులతో పాటు అప్పటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.అప్పటి హెడ్‌మాస్టర్ సంపత్ చారి, టీచర్లు గంగాధర్, చంద్రప్రకాష్, రాజమల్లయ్య, సంజన, శ్రీనివాస్, ప్రకాష్, అటెండర్ రాజమమ్మద్‌లు పాల్గొన్నారు. విద్యార్థులు మహేందర్, రాజేష్, సంతోష్,పవన్, అజయ్, నరేష్, వనిత, వందన తదితరులు ఉన్నారు. సమ్మేళనంలో అందరూ అప్పటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు. స్కూలు జీవితం, బోధనా విధానాలు, స్నేహ సంబంధాలు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమం అందరికీ సంతోషాన్ని అందించింది.

## దాతలను సన్మానించిన సర్పంచ్ బాలరాజు గౌడ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో కీర్తిశేషులు చీర్లవంచ దుబ్బరాజ్యం జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీనివాస్ రాజేష్ దాతగా ముందుకు వచ్చి 10,000 రూపాయల విలువ గల ఆక్వా వాటర్ డిస్పెన్సర్ మెడ (కండక్టర్) ఎల్లయ్య జ్ఞాపకార్థం డాక్టర్ మెడ మహేష్ -మెడ భాస్కర్ మూడు సీలింగ్ ఫ్యాన్లు గ్రామ పంచాయతీ కార్యాలయంకు దాతగా ముందుకు వచ్చి ఇచ్చినటువంటి వారి కుటుంబ సభ్యులను గ్రామపంచాయతీ సర్పంచ్ బాలరాజు గౌడ్ చేతుల మీదుగా శాలువాతో సత్కరించారు ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్కాల్ లో ట్రాక్టర్ బోల్తా పడి యువకుడి కి తీవ్ర గాయాలు.. పరిస్థితి విషమం..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 08(తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం కోర్కాల్ గ్రామానికి చెందిన కనవేన కుమార్ (24) కోర్కల్ గ్రామంలో మొరం తరలిస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి తీవ్ర గాయాలు కాగా,సమాచారం రాగానే వీణవంక 108 వాహనములో ఈ ఎం టీ ఐలవేణి కుమార స్వామి,పైలట్ చిలుమల దేవయ్య అత్యవసర ప్రథమ చికిత్స అందించి జమ్మికుంట లోని ఆదిత్య హాస్పిటల్ తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడ నుండి వెంటనే వరంగల్ పంపించారు.

# జనగామ మున్సిపాలిటీలో తాగునీటికి ఇంకా దిక్కులేదు

-మొదటిపేజీ తరువాయి

మోడీ, ప్రధానమంత్రి కాకముందు గోకుల్ చాట్ లుంబిని పార్క్ అనేక చోట్ల బాంబు పేలుళ్లలో శరీరాలు ముక్కలయ్యాయి సాయిబాబా మందిరంలో పూజలకు పోతే అక్కడ తెగిపడ్డ కంటాలు చనిపోయిన వారి ఆర్తనాదాలు విన్నాము కానీ మోదీ,వచ్చిన తర్వాత ఒక జమ్మూ అండ్ కాశ్మీర్లో కాదు హైదరాబాదులో కూడా బాంబుల మోతలు లేవు రక్తపు మరకలు లేవు ప్రశాంతత నెలకొన్నది. బిజెపికి ఎందుకు ఓటు వేయాలంటే ఇందుకే వేయాలి. బిఆర్ఎస్ వాళ్లకు రాష్ట్రంలో అధికారం లేదు కేంద్రంలో ఒక ఎంపీ లేరు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే దగ్గరికి పోతే నాది అధికార పార్టీ కాదు నిధులు తీసుకురాలేను అని నిస్సహాయ స్థితిలో ఉన్న మాట వాస్తవం కాదా ? ఆయనే ఏం చేయలేకపోతే.. ఆయన నిలబెట్టిన కౌన్సిలర్లను గెలిపిస్తే ఏమన్నా ఉపయోగం ఉంటుందా. లాభమేంటి అని చర్చ పెట్టండి. రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు అనేక సభలు పెట్టారు వరంగల్లో రైతు పాలసీ మీద మీటింగ్ పెట్టారు బీసీ పాలసీ యువ పాలసీ అంటూ మీటింగ్లు పెట్టారు.ఆడబిడ్డలకు 2500 ఇస్తామన్నారు. ఏ ఒక్క ఆడబిడ్డకైనా వచ్చిందా. కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఇస్తానన్నారు. చదువుకునే పిల్లలకు స్కూటీ ఇస్తానన్నారు పెన్షన్లు పెంచుతామన్నారు ఎన్నికల ముందు డబ్బులకు కొదవలేదు అన్నారుకానీ రెండేళ్ల నుంచి ఒక ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. పెన్షన్ పెంచలేదు సరి కదాఈ రెండేళ్లలో ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదు ఎందుకు ఇవ్వడం లేదు అంటే కెసిఆర్ నాకు ఉత్త చిప్ప చేతికి ఇచ్చారు నన్ను కోసిన రూపాయి లేదు అని మాటలు చెబుతున్నారు. డబ్బులే లేవు అని చెప్పిన తర్వాత జనగామలో ఓటు వేస్తే మున్సిపాలిటీకి నిధులు వస్తాయా మున్సిపాలిటీలో పనిచేసిన వారికి నాలుగేళ్లుగా బిల్లులు ఇవ్వడం లేదు పాతవారికి ఇవ్వడానికి డబ్బులు లేకపోతే కొత్తగా అభివృద్ధి ఏం చేస్తారు ?ఓటు వేయండి పనిచేస్తామంటే ఎలా నమ్ముతారు భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ఒకటే ఆలోచన చేశారు..పట్టణాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని స్మార్ట్ సిటీ అమృత నగరాల పేరిట వేలవేల కోట్ల రూపాయలు ఇచ్చి మోరీలు కట్టిస్తున్నారు రోడ్లు వేయిస్తున్నారు తాగునీటికి డబ్బులు ఇస్తున్న మహానాయకుడు నరేంద్ర మోడీ.అవునా కాదా అడగండి దీన్ని చాలెంజ్ చేస్తున్నాను. జనగామ రైల్వే స్టేషన్ ను 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారు. అప్పట్లో ఒక్కనాడన్న రైల్వే స్టేషన్లను పట్టించుకున్న పాపాన పోయారా. రైల్వే బ్రిడ్జిలకు 100% నిధులు కేంద్రం ఇచ్చి నిర్మాణం చేస్తుంది. జనగామ మున్సిపాలిటీ ఏర్పడి 74 సంవత్సరాలు అయినా తాగునీటి సరఫరా జరగక జనగామ వాసులు డబ్బులు పెట్టి వాటర్ క్యాన్లు కొనుక్కునే దుస్థితి ఉంది. ఈ పట్టణంలో అంగన్వాడీ సెంటర్లు ఆశా వర్కర్ల జీతాలు రోడ్లు మొరిలకు డబ్బులు అన్ని కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పెడుతుంది ఎవరు? కేంద్రం కాదా? మనం తింటున్న బియ్యం ఐదు కేజీల చొప్పున కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. ఫైనాన్స్ కమిషన్ నిధుల కోసమే మున్సిపాలిటీ ఎన్నికలు పెట్టారు తప్ప మన మీద ప్రేమతో కాదు 15 ఫైనాన్స్ కమిషన్ నిధులు పంపకపోతే సిబ్బందికి జీతాలు కూడా లేవు కరెంట్ బిల్లు కట్టే పరిస్థితి లేదు అభివృద్ధి చేయగలిగే సత్తా ఒక్క భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉంది. మున్సిపాలిటీని గెలిపించి ఇవ్వండి స్మార్ట్ సిటీ తీసుకువచ్చి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాం ఆ ఇద్దరికి ఓటేసి నిధుల కోసం వారి చుట్టూ తిరగకుండా ఉండాలంటే ఈ పట్టణం అభివృద్ధి చెందాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయండి అని చెప్పడానికి నేను వచ్చాను. మోడీ వచ్చిన తర్వాతనే ఈ దేశంలో పేదరికం తగ్గుముఖం పట్టింది. కాంగ్రెస్ పాలనలో దేశం అప్పుల ఊబిలో కూరకపోయింది. మోడీ పాలనలో మనం తల ఎత్తుకొని బతుకుతున్నాము. సభ అధ్యక్షులు అనిల్ జిల్లా అధ్యక్షులు రమేష్ మాజీ అధ్యక్షులు దశమంత రెడ్డి రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అంజన్ కుమార్, ఉడుగుల రమేష్, తోకల ఉమారాణి, శివరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్‌పై ఏప్రిల్ 1 నుంచి నగదు చెల్లింపులు బంద్.. పెరగనున్న టోల్ చార్జీలు!

-మొదటిపేజీ తరువాయి

ప్రయాణికులకు ముఖ్య గమనిక. ఏప్రిల్ 1 నుంచి ఓఆర్ఆర్‌పై ఉన్న అన్ని టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులను పూర్తిగా నిలిపివేయనున్నారు. ఇకపై ఫాస్టాగ్ లేదా యూపీఐ క్యూఆర్ కోడ్ ద్వారా మాత్రమే టోల్ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. జాతీయ రహదారులపై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న క్యాష్‌లెస్ విధానాన్ని అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఫాస్టాగ్ ఉన్న వాహనాలు ఆటోమేటిక్‌గా స్కాన్ అవుతుండగా, ఫాస్టాగ్ లేనివారు నగదు చెల్లించే అవకాశం ఉంది. ఏప్రిల్ 1 నుంచి ఈ నగదు విధానాన్ని పూర్తిగా రద్దు చేస్తున్నారు. అలాంటి వారు ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి యాప్‌ల ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి చెల్లింపులు చేయవచ్చు. ఓఆర్ఆర్‌పై పెద్ద అంబర్‌పేట్, మేడ్చల్, కోకాపేట, శంషాబాద్‌తో సహా మొత్తం 19 ఇంటర్‌ఛేంజ్ టోల్ ప్లాజాలను హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) నిర్వహిస్తోంది. నగదు నిర్వహణ, రవాణా, భద్రపరచడం వంటి సమస్యలతో పాటు చిల్లర విషయంలో ప్రయాణికులకు, సిబ్బందికి మధ్య తరచూ వాగ్వాదాలు జరుగుతున్నాయని హెచ్‌జీసీఎల్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. రికార్డుల నిర్వహణలో పారదర్శకత లోపించడం, దొంగతనాల వంటి భద్రతాపరమైన సమస్యలను అధిగమించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

## దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి.

– ఏడవ వార్డు మెంబర్ వహీద్ డిమాండ్.



కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 8.

నాపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలనీ లేకపోతే పైఅధికారుల దృష్టికి తీసుకెళ్తానని కోటగిరిలోని ఏడవ వార్డు సభ్యుడు మహమ్మద్ వాజిద్ డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కాలనీలో నీటి సరఫరా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు చెప్పారు దీంతో అక్కడికి వెళ్లి పరిశీలించాను అయితే అజర్ హుస్సేన్ అనే వ్యక్తి మెయిన్ లైన్ నుంచి తన ఇంటికి పైపు కనెక్షన్ తీసుకున్నాడు ఈ విషయమై పంచాయతీ సిబ్బంది కి సర్పంచ్ తో చెప్పాను పంచాయతీ సిబ్బంది ఆ కనెక్షన్ తొలగించారు అయితే ఏడవ తేదీన గ్రామపంచాయతీలో సమావేశం జరుగుతుండగా కొందరితో కలిసి నాపై దాడికి పాల్పడడం సమంజసం కాదని పోలీస్ శాఖ అధికారులు నిందితులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్లు తదితరులు ఉన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేయాలి

- మాట తప్పిన కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించాలి
- 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలి
- ఓటు కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడగండి
- 1, 4, 13,14, 20 వార్డుల్లో ప్రచారంలో పాల్గొన్న నల్లమోతు సిద్దార్థ

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 8:(తెలంగాణ పత్రిక):-



కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ పిలుపునిచ్చారు. ఓటు కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను బాకీ కార్డులను చూపించి నిలదీసి అడగాలని అన్నారు. 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. మాట తప్పిన కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించాలని కోరారు. ఆదివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని 1, 4, 13,14, 20 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు ఓటర్లకు కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసి చైతన్య పరచాలని సూచించారు. మిర్యాలగూడ నియోజకవర్గం శరవేగంతో అభివృద్ధి చెందాలంటే కారు గుర్తు గెలవాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కేసీఆర్ సర్కార్ పాటుపడిందన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు పెట్టి నాణ్యమైన విద్యను అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది. ఇమామ్ లకు, మౌజంలకు నెలనెలా గౌరవ వేతనం ఇచ్చి ఆదుకున్నది కేసీఆర్ పేద ముస్లింలు పండుగ జరుపుకోవాలని రంజాన్ తోఫా ఇస్తే రేవంత్ రెడ్డి దాన్ని బంద్ పెట్టాడు. గతంలో రూ.200 ఉన్న పెన్షన్ ను రూ. 2000 చేసింది కేసీఆర్. కాంగ్రెస్ వాళు వచ్చి రూ.4000 ఇస్తామన్నారు.. ఇచ్చారా? 25 నెలల్లో ఒక్కో అవ్వకు, తాతకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.50,000 బాకీ పడింది. ఆ బాకీ తీర్చాకే ఓట్లు అడగాలి. మహిళలకు రూ.2500 ఇస్తామని మోసం చేశారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకపోతే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కావని ప్రజలతో చెబుతున్నారు. ఇవేమైనా మీఅబ్బ జాగీరా? ఓటేస్తేనే మున్సిపాలిటీలకు నిధులు ఇస్తామని బ్లాక్మెయిల్ చేయడం రేవంత్ రెడ్డి దుర్మార్గపు ఆలోచన మున్సిపాలిటీలకు నిధులు కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుండి జనాభా ప్రాతిపదికన నేరుగా వస్తాయి. అవి ఎవరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండవు.కేసీఆర్ ఉన్నప్పుడు వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇచ్చారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి 12గంటలే ఇస్తున్నాడు. రైతులను మళ్ళీ యూరియా బస్తాల కోసం క్యూ లైన్లలో నిలబెట్టిన ఘనత రేవంత్ రెడ్డి ది అని అన్నారు. ఫిబ్రవరి వచ్చినా యాసంగి రైతుబంధు పడలేదు. ఇప్పటికే రెండు రైతుబంధులను ఎగ్గొట్టి రైతుల నోట్లో మట్టికొట్టారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకాదు కానీ బూతులు మాత్రం బాగా వచ్చు. అదే రైతుబంధు వేస్తే రూ.15,000 వస్తాయి. రైతుల కడుపు నిండుతుంది. రేవంత్ రెడ్డి బూతులు మానేసి పాలన మీద దృష్టి పెట్టాలి. కాంగ్రెస్ వచ్చాక అన్నీ బంద్ అయ్యాయి. కేసీఆర్ కిట్ బంద్, దళిత బంధు బంద్, బీసీ బంధు బంద్, గొర్రెల పంపిణీ బంద్ అయ్యాయి. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తు అభ్యర్థులను గెలిపించండి. రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిని మళ్ళీ పరుగులెత్తిద్దాం పురపీఠంపై గులాబీ జెండా ఎగరవేద్దామని నల్లమోతు సిద్దార్థ అన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టండి

- సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 8 తెలంగాణ పత్రిక



కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 4 కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసి.. కార్మిక వ్యతిరేక చట్టాలను తరిమికొట్టాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయం ఆవరణలో నూతన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన సమ్మె సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక రంగానికి వెన్నుముకగా నిలుస్తున్న కార్మిక రంగానికి వెన్నుపోటు పొడుస్తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 పాత కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా నూతనంగా నాలుగు కార్మిక చట్టాలను తీసుకొని రావడం దుర్మార్గం అన్నారు.ప్రధానంగా పారిశ్రామిక సంబంధాల కోడ్‌లోని నిబంధనల వల్ల ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని, పెద్దసంస్థల్లో కూడా ప్రభుత్వ అనుమతి లేకుండా ఉద్యోగులను తొలగించే అవకాశం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పని గంటలను పెంచే అవకాశం ఉండడం వల్ల కార్మికుల ఆరోగ్యం, కుటుంబ జీవితం ప్రభావితమవుతుందని తెలిపారు. వచ్చే సంవత్సరం నుండి నుంచి దేశవ్యాప్తంగా కార్మికులపై బలవంతంగా రుద్దుతున్న లేబర్ కోడ్‌లు ప్రస్తుత 29 కార్మిక చట్టాల ద్వారా పొందుతున్న కనీస హక్కులు రద్దు కాబోతున్నాయని అన్నారు. న్యాయస్థానాల ద్వారా పొందే హక్కును సైతం నూతన లేబర్ కోడ్స్ నిరాకరిస్తున్నాయని అన్నారు. పాత కార్మిక చట్టాల్లో కనీస వేతనం నిర్ణయించే అంశం కేంద్రం, రాష్ట్రాల ఉమ్మడి అంశంగా ఉందని..నూతన లేబర్ కోడ్‌లలో రాష్ట్రాల హక్కులు తొలగించడం బాధాకరమన్నారు. ఇక నుండి కేంద్రం కనీస వేతనాలు నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న వేతనాలు ఇకపై కేంద్ర ప్రభుత్వ దయా దాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా చెందిన పటాన్చెరు నియోజకవర్గంలో నూతన చట్టాలు కార్మికుల పాలిట ఆశనిపాతంగా మారబోతున్నాయని అన్నారు.నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టబోతున్న సార్వత్రిక సమ్మెలో ప్రతీ కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, బిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండా మనోహర్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు శివ శంకర్ రావు, సీనియర్ కార్మిక నాయకులు నరేందర్, రవి, రావు, లక్ష్మారెడ్డి, సాంబశివరావు, అశోక్, ఖాజా మొయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పార్టీ స్టూవర్టుపురం దొంగల పార్టీ





- అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ దొంగ హామీలే
- కాంగ్రెస్ పార్టీ అంటేనే ఆడవాళ్ళ మెడలో పుస్తెలతాడు దొంగతనం చేసే దండుపాళ్యం బ్యాచ్
- నర్సంపేట ఎన్నికల ప్రచారంలో కేటీఆర్..
- కేటీఆర్ రాకతో నర్సంపేటలో బిఆర్ఎస్ శ్రేణుల్లో జోష్
- రెండేండ్లు గడిచిన అభివృద్ధి శూన్యం
- కారుగుర్తుకు ఓటేసి రేవంత్ రెడ్డి మెడలు వంచాలి
- నర్సంపేట అంటేనే పోరాటాల గడ్డ ఉద్యమాల అడ్డా
- ఒక తప్పు ఓటు వేసినందుకు రెండేళ్లుగా గోసపడుతున్నాం
- నర్సంపేట మున్సిపల్ పై గులాబీ జెండా ఎగరడం ఖాయం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట, తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 08

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ స్టూవర్టుపురం దొంగల పార్టీ, లంగల పార్టీ అని డిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపాలిటీ లో జరగనున్న ఎన్నికలలో భాగంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల రోడ్ షోలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొన్నారు. పట్టణంలోని అమరవీరుల స్థూపం నుండి అంగడి రోడ్డు మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు బిఆర్ఎస్ భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ర్యాలీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మహిళలకు నెల నెల ఇస్తానన్న 2500, 4000 పెన్షన్ చదువుకునే మహిళలకు స్కూటీ, పెళ్లి చేసుకునే ఆడపిల్లలకు కులం బంగారం అక్కడికి వచ్చిన ప్రజలను అడగగా రేవంత్ ఇస్తానన్న హామీలు నెరవేర్చలేని తెలిపారు. రైతులకు ఇవ్వనున్న రైతుబంధు సకాలంలో ఇవ్వక రైతులు ఇబ్బందులు పడుతున్నారని రేవంత్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు ఇస్తానన్న తులం బంగారం ఇవ్వడం కాకుండా ఉన్న పుస్తెలు సీఎం రేవంత్ రెడ్డి కాజేస్తాడని ఎద్దేవ చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రామన్న దయతో నేను తెచ్చిన నిధులతో మీ ఇంట్లో ఫోటో గడుస్తుందని గుర్తుంచుకో, స్థానిక ఎన్నికలలో అన్ని మండల కేంద్రాలలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తే కాంగ్రెస్ వల్ల కళ్ళు మండుతున్నాయని ఎద్దేవా చేశారు, ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జి తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నెపునేని నరేందర్ , ఓడిసి ఎమ్మెస్ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, 30 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరును చూసి ఓట్లు వేయండి

- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్

కామారెడ్డి ,ఫిబ్రవరి 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి బిచ్కుంద మున్సిపార్టీలలో ఆదివారం రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ రోడ్‌షో లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మంత్రితోపాటు ఎల్లారెడ్డి జుక్కల్ ఎమ్మెల్యేలు మదన్మోహన్రావు, తోట లక్ష్మీకాంతరావు, డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆజారుద్దీన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నిరుపేదల కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎన్నికల్లో చెప్పిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజల మరణాలను పొందుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందరి మండలాలు పొందుతుందని మంత్రి అన్నారు. గూడు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇందిరమ్మ పథకం కింద ఐదు లక్షలు మంజూరు చేయడం కోట్లాది రూపాయలు ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ నిర్మించి మాట నిలబెట్టు కుంటుందని అదేవిధంగా చెప్పిన సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నామని ప్రజలు పథకాల అమలు తీరును చూసి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించి ఆశీర్వదించాలని ఆయన కోరారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉత్సాహభరితంగా కొనసాగింది.రాష్ట్రమంత్రి మహమ్మద్ అజారుద్దీన్ రోడ్ షోకు ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. ఈ కార్యక్రమం మొత్తం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు ఆధ్వర్యంలో విజయ వంతంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి హాజరైన మంత్రి కి కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు , డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఘనంగా నిర్వహించారు .

# బోధన్ పట్టణంలో కవాతు కార్యక్రమం బోధన్ పోలీసులు..

తెలంగాణ పత్రిక బోధన్ మండలం ఫిబ్రవరి 8.




నిజాంబాద్ జిల్లా సిపి ఆదేశాల మేరకు బోధన్ మండలంలోని బోధన్ పోలీసులు ఈరోజు సాయంత్రం 5. గంటలకు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం. బోధన్ ఏసిపి. శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో శకర్ నగర్ ఏరియాలో ఈరోజు సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలా బోధన్ టౌన్ ఎస్హెచ్ఓ వెంకటనారాయణ రూరల్ ఎస్హెచ్ఓ. విజయ్ బాబు టౌన్ ఎస్ఐ హబీబ్ ఖాన్ ఎస్సై భాస్కర చారి మనోజ్ కుమార్ రూరల్ ఎస్సై మచ్చందర్ రెడ్డి కోటగిరి మండలం ఎస్సైలు సిఐలు రెంజల్ మండలం ఎస్ఐ రమ పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతాంగానికి అండగా నిలిచిన కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలి

- రాష్ట్రంలో తాగు, సాగునీరు, విద్యుత్ కష్టాలు లేకుండా చేసిన నాయకుడు కేసీఆర్ - మాజీ ఎంపీ నామ

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది - మాజీ ఎంపీ నామ కాంగ్రెస్ అంటేనే యూరియా కష్టాలు, రైతాంగానికి అవస్థలు - మాజీ ఎంపీ నామ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించి మంచి మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రజలను కోరారు. ఆదివారం నాడు బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కలిసి చైర్‌పర్సన్ అభ్యర్థి కట్టా స్వరూపరాణి, 18వ వార్డు అభ్యర్థి రాచబంటి శ్రీదేవి, 19వ వార్డు దామ ఉమ, 17వ వార్డు రాచర్ల పద్మ, 10వ వార్డు కిన్నెర కృష్ణ, 11వ వార్డు దొంతెబోయిన వెంకటేశ్వర్లుల విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదంతో తాను రెండు సార్లు పార్లమెంట్‌కు వెళ్లడం జరిగిందన్నారు. పదిహేడవ లోక్‌సభలో కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సమస్యలపై పోరాడి రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టామన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో నాలుగు కోట్లతో శాంతినగర్ నుండి లాలాపురం వరకు బీటీ రోడ్ మంజూరు చేయించడంతో పాటు గ్రామంలో అనేక సీసీ రోడ్లు వేయించడం జరిగిందన్నారు. అలాగే నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా బోర్లు వేయించడం, మొదటిసారి ఎంపీ అయినప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక లక్ష గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు బంధు, రైతు భీమా వంటి సంక్షేమ పథకాలను తీసుకువచ్చి రైతాంగానికి అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో తాగు, సాగునీరు, విద్యుత్ కష్టాలు లేకుండా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ అంటేనే యూరియా కష్టాలు, రైతాంగానికి అవస్థలు అని విమర్శించారు. కేసీఆర్ పాలనలో ఆయన సూచనల మేరకు పార్లమెంట్‌లో కేంద్రంపై పోరాడి రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూరియా నిల్వలు తీసుకువచ్చి అందుబాటులో ఉంచామన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇప్పుడు ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను బాకీ కార్డుతో నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, వైరా నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.